

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 94 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 21 - సెప్టెంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## కర్నూలు ఉల్లి రైతులకు శుభవార్త..

## అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం




ఉల్లి రైతులకు చంద్రబాబు సర్కార్ భరోసా..

హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం

24,218 మంది రైతులకు లబ్ధి చేకూర్చనున్న ప్రభుత్వ నిర్ణయం

కిలో రూ.12 చొప్పున ఉల్లి కొనుగోలుకు సర్కార్ చర్యలు

జగన్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్న టీడీపీ విమర్శ

రాయలసీమకు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీటిని విడుదల చేశామన్న తిక్కారెడ్డి


రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టీకరణ

అమరావతి : రాష్ట్రంలో ఉల్లి ధరల పతనంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కర్నూలు జిల్లా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. రైతుల కన్నీళ్లు తుడిచేందుకు హెక్టారుకు రూ.50,000 చొప్పున ఆర్థిక సాయం

# మాచర్లలో స్వచ్ఛాంధ్ర

# స్వర్ణాంధ్ర ప్రజావేదిక సభ

- మాచర్లలో అరాచకాలను సహించబోమని గట్టి హెచ్చరిక
- పల్నాడు జీవనాడి వరికెపుడిశెల ప్రాజెక్టు పూర్తికి చంద్రబాబు హామీ
- మాచర్ల మున్సిపాలిటీకి రూ. 50 కోట్ల అదనపు నిధులు
- మాచర్లలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు నిర్ణయం
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్న సీఎం




అమరావతి : "మాచర్లకు అసలైన స్వాతంత్ర్యం వచ్చింది... ఇక్కడి ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం శాశ్వతంగా ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో ఆయన ప్రసంగిస్తూ, ఈ ప్రాంతంలో గతంలో జరిగిన అరాచకాలపై తీవ్రంగా స్పందించారు. రౌడీయిజం, విధ్వంసాలకు పాల్పడితే ఇకపై చూస్తూ ఊరుకోబోమని, అలాంటి వారి ప్రవర్తన మార్చుకోకపోతే ప్రజలు క్షమించరని ఆయన గట్టిగా హెచ్చరించారు. తనను గతంలో మాచర్లకు రానీయకుండా ఇంటికి తాళ్లు కట్టిన వారే, తమ మెడలకు ఉరితాళ్లు వేసుకున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిసరాల్లోని చెత్తతో పాటు రాష్ట్రంలోని రాజకీయ చెత్తను కూడా పూర్తిగా తొలగిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

పలనాడు అభివృద్ధి నా బాధ్యత

పల్నాడు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "పల్నాడులో తలసరి ఆదాయం తక్కువగా ఉంది.

## తిరుమల పరకామణిలో వంద కోట్ల రూపాయల దోపిడీ జరిగిందన్న లోకేశ్




- దొంగతనం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపణ
- మాజీ సీఎం జగన్, భూమనపై లోకేశ్ ఫైర్
- దోచిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ఆరోపణ

అమరావతి : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా

## పరాధీనతే మన నిజమైన శత్రువు

# అన్న ప్రధాని మోదీ

- ఆత్మనిర్భర్ భారత్‌తోనే ప్రపంచంలో గౌరవం అని స్పష్టం
- విదేశీ షిప్పింగ్‌పై ఏటా రూ.6 లక్షల కోట్ల భారీ వ్యయం
- మన రక్షణ బడ్జెట్‌కు సమానమైన మొత్తమని వెల్లడి
- కాంగ్రెస్ విధానాలతోనే షిప్పింగ్ రంగం కుప్పకూలిందని విమర్శ

ఢిల్లీ : భారతదేశానికి అసలైన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.



దేశ బలోపేతానికి, ప్రపంచ గౌరవానికి స్వావలంబన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ, గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచంలో మనకు పెద్ద శత్రువులెవరూ లేరు. ఇతర దేశాలపై ఆధారపడటమే మన ఏకైక నిజమైన శత్రువు. ఈ పరాధీనత అనే శత్రువును మనమందరం కలిసి ఓడించాలి" అని మోదీ పిలుపునిచ్చారు. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం

## ట్రంప్ H-1B బ్లండర్

## భారత్‌కు గోల్డెన్ ఛాన్స్

ట్రంప్ ఒక్క తప్పుతో భారత్‌కు సువర్ణ అవకాశం- భారతీయ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, వైద్యులు, స్టార్టప్ ఫౌండర్స్ స్వదేశానికి తిరిగొచ్చే ఛాన్స్- భారత్ జీడీపీ 1 శాతం పెరిగే ఛాన్స్?!

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక తప్పుడు నిర్ణయం భారత్‌కు కలిసిరానుంది. హెచ్-1బీ వీసా ఫీజును రూ.6 లక్షల నుంచి రూ.88 లక్షలకు అమెరికా పెంచడం అనేది మన దేశానికి గోల్డెన్ ఛాన్స్‌లా మారనుందని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ సహా పలువురు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు విదేశీ నిపుణుల రాకను నియంత్రిస్తే, దాని వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని అమెరికా కాంగ్రెస్ చట్టసభ సభ్యుడు రాజా కృష్ణమూర్తి అంచనావేశారు. ఇక హెచ్1బీ వీసా ఫీజు పెంపు వల్ల అమెరికా సాంకేతిక రంగంలో సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని జో బైడెన్‌కు సలహాదారుగా వ్యవహరించిన అజయ్ భూటోరియా తెలిపారు. ఓవరాల్?గా చూసుకుంటే ట్రంప్ చేసిన తప్పిదం వల్ల భారత్?కు సువర్ణావకాశం వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

రిటర్న్? టు ఇండియా

రానున్న మూడేళ్లలో హెచ్-1బీ వీసాల గడువు ముగిస్తే, లక్షలాది మంది భారతీయ టెక్, ఐటీ నిపుణులు స్వదేశానికి తిరిగొస్తారు. వీరంతా ప్రస్తుతం ఇంజినీర్లు, మిగతా..2లో

## భారత్‌కు బలహీనమైన ప్రధాని

## వీసా రుసుము పెంపుపై కాంగ్రెస్ విమర్శలు

- వీసా రుసుమును ట్రంప్ పెంచడాన్ని ఖండించిన కాంగ్రెస్?- మోదీపై విమర్శలు
- భారత్‌కు ఒక బలహీనమైన ప్రధాని ఉన్నారని లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శించారు.

ఢిల్లీ : హెచ్1బీ వీసాల దరఖాస్తు ఫీజును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా పెంచిన వేళ ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్‌కు ఒక బలహీనమైన ప్రధాని ఉన్నారని లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 2017లో




ఇప్పటికే పెట్టిన పోస్ట్?ను ట్యాగ్? చేశారు. అప్పుడు వీసా సమస్యపై ట్రంప్?తో డొనాల్డ్ ట్రంప్?తో చర్చించనందుకు ప్రధాని ప్రశ్నించారు. ఇప్పుడు "నేను మళ్లీ చెబుతున్నాను. దేశానికి బలహీనమైన ప్రధానమంత్రి ఉన్నారు" అంటూ రాహుల్ పోస్ట్ చేశారు.

### బర్త్‌డే రిటర్న్ గిఫ్ట్ భారతీయులను ఆందోళనకు గురిచేస్తోంది!

అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్ నుంచి వచ్చిన బర్త్‌డే రిటర్న్ గిఫ్ట్ భారతీయులను ఆందోళనకు గురిచేస్తోందని

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 12 కోట్ల గంజాయి స్వాధీనం

సంచిలో కోట్లాది రూపాయల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయి తరలింపు

దుబాయ్ నుంచి వచ్చిన

ప్రయాణికురాలి వద్ద నుండి స్వాధీనం

కేసు నమోదు చేసుకుని

దర్యాప్తు చేస్తున్న పోలీసులు

శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు రూ. 12 కోట్ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒక సంచిలో తరలిస్తున్న మిగతా..2లో



## తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి

ప్రకృతిని ఆరాధించే గొప్ప వేడుకగా అభివర్ణన

రాష్ట్ర ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమన్న ముఖ్యమంత్రి

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని వెల్లడి

తొమ్మిది రోజుల పాటు వేడుకలు వైభవంగా జరపాలని ఆకాంక్ష

హైదరాబాద్: తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, మహిళల ఔన్నత్యానికి ప్రతీక అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఐక్యతకు, కష్టసుఖాలను కలిసి పంచుకునే వారి సామూహిక జీవన విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. మిగతా..2లో



## తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత




- రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరన్న జాగృతి అధ్యక్షురాలు
- కాంగ్రెస్ లోకి వెళ్లే ఆలోచన తనకు లేదని స్పష్టత
- చింతమడకలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటానని వెల్లడి

## సుప్రీం తీర్పు తర్వాతే "స్థానిక ఎన్నికలు"

# 'కవిత పార్టీ'పై సీఎం రేవంత్ ఏమన్నారంటే!

- 2018 ఎన్నికల్లో తెలంగాణలోనూ ఓట్ల చోరీ
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో వేచిచూస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.
- రాష్ట్ర ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత సృష్టించి తద్వారా బీఆర్ఎస్‌కు మేలు చేయాలనుకుంటోందని అన్నారు.



హైదరాబాద్ : రాష్ట్రపతి, గవర్నర్లు తమ ముందుకు వచ్చిన బిల్లులపై 90 రోజుల్లోపు నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వుపై రాష్ట్రపతి స్పష్టత కోరిన నేపథ్యంలో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వచ్చే వరకూ తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో వేచిచూస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం దిల్లీలోని అధికార నివాసంలో సీఎం విలేకర్లతో నిర్వహించిన చిట్?చాట్?లో మాట్లాడారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులతోపాటు, రాష్ట్రంలో రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ పంపిన మరో బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. మిగతా..2లో

## బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకుంటున్నట్లు

# బీఆర్ఎస్ దొంగ వీడియోలు..

## మంత్రి సీతక్క తీవ్ర ఆరోపణలు



- మహిళలకు ఉచిత ప్రయాణంపై బీఆర్ఎస్ వాళ్లు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు.
- మహిళల బాగు కోరే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని, దొంగ వీడియోలను బీఆర్ఎస్ మాయ మాటలను మహిళలు నమ్మొద్దని సూచించారు. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 12 కోట్ల గంజాయి స్వాధీనం

భారీ విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని డీఆర్ఐ అధికారులు సీజ్ చేశారు. దుబాయ్ నుంచి వచ్చిన ఒక ప్రయాణికురాలి వద్ద దీనిని గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంజాయి తరలించిన ప్రయాణికురాలిని ఎన్డీపీఎస్ చట్టం 1985 కింద అరెస్టు చేసి విచారణ చేస్తున్నారు. హైడ్రోఫోనిక్ గంజాయి ఒక నిషేధిత మత్తు పదార్థం. దీని అక్రమ రవాణా, నిల్వ, విక్రయంపై భారతదేశంలో కఠినమైన శిక్షలు అమల్లో ఉన్నాయి. ఈ నేరం యొక్క తీవ్రతను బట్టి కోర్టు విచారణ కొనసాగుతోంది.

## తిరుమల పరకామణిలో వంద కోట్ల రూపాయల దోపిడీ జరిగిందన్న లోకేశ్

భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ... ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసినప్పటికీ జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు" అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు వీడియోను కూడా పంచుకున్నారు.

## పరాధీనతే మన నిజమైన శత్రువు అన్న ప్రధాని మోదీ

ఇతరుల చేతుల్లో పెట్టలేమని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం తప్పనిసరిగా ఆత్మనిర్భర్‌గా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించకుండా, విదేశీ నౌకలకు అద్దె చెల్లించడానికే వారు ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. దీనివల్ల దేశంలో షిప్పింగ్ రంగం పూర్తిగా కుప్పకూలిందని, 90 శాతం వాణిజ్యం కోసం విదేశీ నౌకలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. "ప్రపంచవ్యాప్తంగా సరుకు రవాణా కోసం విదేశీ షిప్పింగ్ సంస్థలకు భారత్ ఏటా దాదాపు రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తోంది. ఈ మొత్తం మన రక్షణ బడ్జెట్‌తో దాదాపు సమానం" అని మోదీ వివరించారు. అమెరికా ఇటీవల హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం, భారత దిగుమతులపై సుంకాలు కొనసాగించడం వంటి పరిణామాల నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత

హైదరాబాద్: రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ చోటివ్వరని, తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందేనని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు విషయమై ఇంకా ఆలోచించలేదని చెప్పారు. కాంగ్రెస్ లోకి వెళతారన్న ప్రచారాన్ని కవిత తిప్పికొట్టారు. తనకు ఆ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనను సంప్రదించలేదని తేల్చిచెప్పారు. హరీశ్ రావుతో విభేదాలపై స్పందిస్తూ.. కాళేశ్వరం అంశంలో తప్ప హరీశ్ రావుపై తనకెలాంటి కోపంలేదన్నారు. నీటిపారుదల శాఖలో ఫైళ్లు నేరుగా ముఖ్యమంత్రి వద్దకే వెళుతున్నాయని 2016లోనే తాను కేటీఆర్ కు సూచించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ, హరీశ్‌రావు, సంతోష్ సోషల్ మీడియాలు తనపై చేస్తున్న దాడిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కాగా, ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకలకు తాను హాజరవుతానని కవిత తెలిపారు.

### ఆల్మట్టి విషయంలో సుప్రీంకు వెళతాం..

ఆల్మట్టి ఆనకట్ట పెంపు విషయంలో కర్ణాటక ప్రభుత్వ తీరుపై కవిత మండిపడ్డారు. సుప్రీంకోర్టు స్టే విధించినా అక్కడి సర్కారు లెక్కచేయడంలేదని విమర్శించారు. కర్ణాటకను అడ్డుకోకుంటే కృష్ణా నదిలో నీటి చుక్క కూడా మిగలదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టిపై వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. లేదంటే జాగృతి తరఫున తామే అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని ప్రభుత్వాన్ని కవిత హెచ్చరించారు.

## బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకుంటున్నట్లు బీఆర్ఎస్ దొంగ వీడియోలు..

హైదరాబాద్: బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకుంటున్నట్లు బీఆర్ఎస్ వాళ్లు దొంగ వీడియోలు క్రియేట్ చేస్తున్నారని మంత్రి సీతక్క ఆరోపించారు. మహిళలకు ఉచిత ప్రయాణంపై బీఆర్ఎస్ వాళ్లు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. శనివారం యూసుఫ్ గూడాలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జరుగుతున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళల బాగు కోరే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని, దొంగ వీడియోలను బీఆర్ఎస్ మాయ మాటలను మహిళలు నమ్మొద్దని సూచించారు.

ఎక్స్‌లో న్యూడ్ వీడియోలు, న్యూడ్ వీడియో కాల్.. రూ.3.80 కోట్లు కొల్లగొట్టిన స్కామర్లు

నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిందని ఆరోపించారు. మహిళలు రూపాయి రూపాయి ఆదా చేసుకొని అభయహస్తం ద్వారా రూ. 1800 కోట్లు జమ చేస్తే.. ఆ డబ్బులు కూడా కేసీఆర్ ప్రభుత్వం మింగేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. దాదాపు రూ.3,500 కోట్ల మేర వడ్డీ రుణాలు ఎగొట్టిందని ఆరోపించారు. ఏడాదికి రూ.100 బతుకమ్మ చీర ఇచ్చి 100 సార్లు ప్రచారం చేసుకున్నారని, నాసిరకం చీరలు ఇచ్చి మహిళలను అగౌరవపరిచారని అన్నారు. ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసే పాటలు రాయిస్తున్నారు. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తున్న దుర్మార్గులు బీఆర్ఎస్ నాయకులు అని ఫైర్ అయ్యారు.

తెలంగాణలో దారుణం.. సాక్షాత్తు కలెక్టరేట్‌లో లైంగిక వేధింపులు

బతుకమ్మ పాటలు కాకుండా బీఆర్ఎస్ పాటలతో బతుకమ్మలాడుతూ బతుకమ్మను అవమానిస్తున్న బీఆర్ఎస్‌కు మహిళలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అందరూ సంతోషంగా ఉంటే బీఆర్ఎస్‌కు నచ్చదన్నారు. వాళ్లకు అధికారం పోయింది కాబట్టి అన్ని అనర్థాలే కనిపిస్తాయన్నారు. సొంత ఆడబిడ్డ కవిత ఫోన్లు టాప్ చేసిన బీఆర్ఎస్ పెద్దలు.. తెలంగాణ ఆడబిడ్డల మంచిని ఎట్టి పరిస్థితుల్లో కోరుకోరని సీతక్క చెప్పుకొచ్చారు.

## ఉల్లి రైతులకు చంద్రబాబు సర్కార్ భరోసా.. హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం

అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చిందని కొనియాడారు. ఖరీఫ్ సీజన్‌లో కర్నూలు జిల్లా వ్యాప్తంగా 45,278 ఎకరాల్లో ఉల్లి సాగు చేసిన 24,218 మంది రైతులకు ఈ సాయం ద్వారా లబ్ధి చేకూరుతుందని తిక్కారెడ్డి వివరించారు. అంతేకాకుండా, ఉల్లి ధర కిలోకు రూ.12 కంటే తగ్గకుండా చూసేందుకు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తోందని, తద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతు పక్షపాతిగా నిలుస్తోందని అన్నారు. గత జగన్ ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారని తిక్కారెడ్డి ఆరోపించారు. "జగన్ రెడ్డి హయాంలో ఉల్లి ధరలు కిలోకు రెండు, నాలుగు రూపాయలకు పడిపోయి రైతులు రోడ్డున పడ్డారు. క్వింటా ధర రూ.517కు పడిపోవడంతో కూలీ ఖర్చులు కూడా రాని దయనీయ పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఎన్నికల ముందు రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి, రైతులను మోసం చేశారు" అని ఆయన విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016, 2018 సంవత్సరాల్లో మార్కెట్ జోక్యం చేసుకుని లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఉల్లి రైతుల్నే కాకుండా, అన్ని రకాల రైతులను ఆదుకుంటోందని తిక్కారెడ్డి తెలిపారు. ఏడాదికి రూ.20,000 పెట్టుబడి సాయం హామీలో భాగంగా ఇప్పటికే తొలి విడతగా రూ.7,000 జమ చేసిందని, మామిడి, పొగాకు, కోకో, కాఫీ రైతులకు సైతం అండగా నిలుస్తోందని చెప్పారు. రాయలసీమ రైతుల ప్రయోజనాల కోసం హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు ద్వారా కేవలం 100 రోజుల్లో 1,800 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి చంద్రబాబు చారిత్రక ఘనత సాధించారని ప్రశంసించారు. టమాటా రైతుల కోసం పత్తికొండలో త్వరలోనే టమాటా జ్యూస్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నారా లోకేశ్ కృషి చేస్తున్నారని, కర్నూలును ఇండస్ట్రీ హబ్‌గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తిక్కారెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి

రాష్ట్రంలోని ఆడపడుచులందరూ ఈ పూల పండుగను సంతోషంగా, కలిసికట్టుగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ తొమ్మిది రోజుల ఉత్సవాలను రాష్ట్ర ప్రజలందరూ ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.


# మాచర్లలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రజావేదిక సభ

మొదటి పేజీ తరువాయి

మాచర్ల, గురజాల ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఇతర ప్రాంతాలతో సమానంగా నిలుపుతాం," అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ప్రాంత రైతుల జీవనాడి అయిన వరికెపుడిశెల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్ష మందికి తాగునీరు అందుతుందని వివరించారు. మొదటి దశలో 1.45 టీఎంసీలు, రెండో దశలో 6.3 టీఎంసీల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. అలాగే, జల్ జీవన్ మిషన్ ద్వారా రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని తెలిపారు.

పోలవరం నుంచి నదుల అనుసంధానం వరకు

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం విధ్వంసం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. "మేం 76 శాతం పనులు పూర్తి చేస్తే, ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలుపెట్టి



పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయేలా చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు పునర్నిర్మాణ పనులు చేపట్టింది. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం" అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని నదుల అనుసంధానంపై కూడా ఆయన కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే గోదావరి-కృష్ణా నదులను కలిపామని, త్వరలోనే గోదావరిని వంశధారతో, ఆ తర్వాత పెన్నా నదితో అనుసంధానిస్తామని తెలిపారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ వల్లే ఈ ఏడాది రాష్ట్రంలోని 94 శాతం రిజర్వాయర్లు నిండాయని గుర్తుచేశారు.

### రైతులకు, స్థానిక ప్రజలకు వరాలు

ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గానికి పలు వరాలు ప్రకటించారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి అదనంగా రూ. 50 కోట్లు కేటాయిస్తున్నామని, వంద పడకల ఆసుపత్రిని కూడా మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి నిర్మించాలనే ఆలోచన ఉందన్నారు. రైతుల కోరిక మేరకు ఈ ప్రాంతానికి మిర్చి బోర్డు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంట నాణ్యతపై దృష్టి పెట్టాలని రైతులకు సూచిస్తూ, అధిక దిగుబడి కోసం యూరియా వంటివి వాడొద్దని, ఇప్పుడు అంతర్జాతీయంగా పంటలను పరీక్షించాకే కొనుగోలు చేస్తున్నారని గుర్తుచేశారు. చారిత్రక పల్నాటి వీరారాధన ఉత్సవాలను ఇకపై ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందని ఆయన ప్రకటించారు.

# భారత్‌కు బలహీనమైన ప్రధాని- వీసా రుసుము పెంపుపై కాంగ్రెస్ విమర్శలు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. హెచ్1బీ వీసాలు పొందుతున్న వారిలో 70 శాతం మంది భారతీయులే ఉండటంతో ఆ ప్రభావంపై దేశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే 50 శాతం సుంకాల కారణంగా 10 రంగాల్లో భారత్ 2 లక్షల 17 వేల కోట్ల సంపద కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. హౌడీ మోదీని ఉద్దేశిస్తూ, విదేశాంగ విధానం ఈవెంట్లను ఏర్పాటు చేసేదిగా కాకుండా దేశ ప్రయోజనాలను రక్షించేలా ఉండాలని ఖర్గే విమర్శించారు. కౌగిలింతలు, నినాదాలను పక్కనపెట్టి దేశానికి ప్రాధాన్యమిచ్చే విదేశాంగ విధానాన్ని అమలు చేయాలని ఖర్గే పేర్కొన్నారు. "భారత జాతీయ ప్రయోజనాలు అత్యున్నతమైనవి. హగ్స్, నినాదాలు, కచేరీలు విదేశాంగ విధానం కాదు! విదేశాంగ విధానం అంటే మన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడం, భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం" అని ఆయన అన్నారు.

భారత్?తో అమెరికా యుద్ధం!

అమెరికా ఉద్దేశపూర్వకంగా భారతదేశంతో యుద్ధం చేస్తోందని ఎంపీ మనీశ్ తివారీ ఆరోపించారు. "వాషింగ్టన్ క్రమపద్ధతిలో దాడి చేస్తోంది. వీసా విషయంలో జరిగినది యాదృచ్ఛికం కాదు. మీరు దానిని సందర్భోచితంగా పరిశీలిస్తే, పాకిస్థాన్? ప్రోద్బలంతో అమెరికా చేసిన ముందస్తు కాల్పుల విరమణ ప్రకటన, వైట్ హౌస్‌లో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌ను సత్కరించడం, ఆ తర్వాత అమెరికా విధించిన 50% సుంకాలు, సౌదీ- పాక్? రక్షణ భాగస్వామ్యం, ఇవన్నీ అమెరికా మద్దతు లేకుండా జరిగేవి కావు. కాబట్టి, చాలా క్రమబద్ధమైన పద్ధతిలో అమెరికా ఉద్దేశపూర్వకంగా భారత్?తో యుద్ధానికి పాల్పడుతోంది. ఇది ద్వైపాక్షిక సంబంధాలకు మంచిది కాదు" అంటూ ఆయన అభిప్రాయపడ్డారు.

### దేశం మొత్తం నేడు ప్రధాని మోదీని ప్రశ్నిస్తోంది!

మరో కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా కూడా స్పందించారు. దేశం మొత్తం నేడు ప్రధాని మోదీని ప్రశ్నిస్తోందని అన్నారు ."ఇది కొత్త పరిణామం కాదు. 2017 జులై 5న రాహుల్ గాంధీ ట్వీట్ చేసి, ఇది జరగబోతోందని, ఏదో ఒకటి చేయబోతోందని ప్రధాని మోదీని హెచ్చరించారు. కానీ ఆయన అప్పట్లో, నేటికీ బలహీనమైన ప్రధాని. ఈ రోజు ఫలితమిది. దేశంలోని కోట్లాది మంది యువత నష్టపోనున్నారు. ట్రంప్ రోజూ మనల్ని అవమానిస్తున్నారు. కానీ ప్రధాని మౌనంగా ఉన్నారు" అని ఆయన అన్నారు.

# సుప్రీం తీర్పు తర్వాతే "స్థానిక ఎన్నికలు" – 'కవిత పార్టీ'పై సీఎం రేవంత్ ఏమన్నారంటే!

మొదటి పేజీ తరువాయి

42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో తాము సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పును బట్టి తదుపరి కార్యాచరణ చేపట్టి ముందుకు వెళ్లనున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఉత్తర్వులపై ఏం చేయాలన్న విషయంపై న్యాయనిపుణులతో చర్చించి తగిన విధంగా స్పందిస్తామన్నారు. అవసరమైతే హైకోర్టుకు ఇప్పుడున్న పరిస్థితులు పూర్తిగా వివరించి మరింత గడువు కోరనున్నట్లు వెల్లడించారు. యూరియా విషయంలో రాష్ట్రంపై కేంద్రం కక్ష సాధింపు : బీఆర్?ఎస్?కు మేలు చేయడానికే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా యూరియా కొరత సృష్టిస్తోందని ఈ విషయంలో కేంద్రం తెలంగాణపై రాజకీయ కక్షసాధింపునకు దిగుతోందని సీఎం రేవంత్? రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత సృష్టించి తద్వారా బీఆర్?ఎస్?కు మేలు చేయాలనుకుంటోందని అన్నారు. ఈ సీజన్‌లో రాష్ట్రానికి మొత్తం 9.8 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, ఇప్పటికి 2 లక్షల టన్నుల కొరత ఉందని తెలిపారు. కేంద్రం ఈ తీరుగా వ్యవహరిస్తుండడంతో మళ్లీ దొరుకుతుందో లేదోనన్న భయంతో రైతులు ఎక్కువ కొనుగోలు చేస్తున్నారని దీనికితోడు రాష్ట్రంలో యూరియా లేదని బీజేపీ, బీఆర్?ఎస్?లు కూడబలుక్కొని ప్రకటనలు చేస్తుండటంతో ప్రజలు వారి వలలో చిక్కుకుంటున్నారని చెప్పారు. హైడ్రాను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు : హైదరాబాద్‌లో ఆక్రమణల తొలగింపునకు ఏర్పాటుచేసిన హైడ్రాను ప్రజలు ఇప్పుడు అర్థం చేసుకుంటున్నారని, నగరంలో ఆక్రమణలు, ముంపు నుంచి కాపాడాలన్న ఉద్దేశం తప్పితే ఇందులో తన వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదని రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులన్నీ రోజుకు 2 సెంటీమీటర్ల వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసినవేనని కానీ ఇప్పుడు కేవలం రెండు గంటల్లోనే 30 నుంచి 50 సెంటీమీటర్ల కుండపోత వర్షం కురుస్తోందన్నారు. ఓ మైనార్టీ నేత మంత్రి అవుతారు : రాష్ట్ర కేబినెట్?లోకి కచ్చితంగా ఒక మైనార్టీ వస్తారని అది ప్రస్తుత ఎమ్మెల్సీ అజారుద్దీనా ఇంకెవరైనానా అన్నది తనేమీ చెప్పలేనని రేవంత్? రెడ్డి తెలిపారు. చట్టసభలో సభ్యుడు కాని వ్యక్తిని కూడా మంత్రివర్గంలోకి తీసుకొని ఆరునెలల్లోపు చట్టసభకు పంపే అవకాశం కూడా ఉంటుంది కదా అని వ్యాఖ్యానించారు. నాడు కొడంగల్‌లోనూ 15 వేల ఓట్ల చోరీ : దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందన్న కాంగ్రెస్? అగ్రనేత రాహుల్‌గాంధీ వాదనల్లో నిజం ఉందని రేవంత్? రెడ్డి అన్నారు. 2018 ఎన్నికల సమయంలో తెలంగాణలో 28 లక్షల ఓట్లు తీసేసినట్లు అప్పటి ఎలక్షన్? అధికారి రజత్‌కుమార్ నాడు అంగీకరించారని గుర్తుచేశారు. తన కొడంగల్ నియోజకవర్గంలో కూడా 15 వేల ఓట్లు తొలగించినట్లు చెప్పారు. ఆనాడు తాను ఈ విషయాలన్నీ బయటపెట్టినట్లు గుర్తుచేశారు. ప్రతిచోటా 5 నుంచి 10 శాతం ఓట్ల చోరీ జరుగుతోందని, ఇది లక్షల మెజార్టీతో గెలిచే అభ్యర్థులపై ప్రభావం చూపకపోయినా 5 నుంచి 10 వేల ఓట్ల తేడా ఉన్న చోట అభ్యర్థుల విజయావకాశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. కవిత పార్టీ పెడితే ఏం జరుగుతుందో తెలియాలంటే మూడేళ్లు ఆగాలి : మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాలకు రాష్ట్రంలో ఎంతోమంది యువకులు బలయ్యారని, వాటి కారణంగానే ఇప్పుడు ఆ కుటుంబంలో ముసలం పుట్టిందని రేవంత్? రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అవినీతితో సంపాదించిన సొమ్ముల కోసం ఇప్పుడు వారి కుటుంబ సభ్యులు తన్నుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోశ్‌రావు కవితను లక్ష్యంగా చేసుకున్నారని, ప్రజలు ఎలా చూస్తారన్నది కాలమే చెప్పాలని అన్నారు. అది కేవలం వారి కుటుంబ వ్యవహారమేనని, కవిత పార్టీ పెడితే ఏం జరుగుతుందన్న దానికోసం మూడేళ్లు వేచిచూడాలని తెలిపారు. ఇప్పుడు పార్టీ పెడతామంటున్నవాళ్లు రేప్పొద్దున ఆస్తులు, పదవుల పంపిణీలో రాజీ కుదిరితే తామంతా ఒక్కటే అంటారని అందువల్ల వాళ్లను నమ్మలేమని అన్నారు. గోదావరి జలాల్లో ఎంత ఉపయోగించుకున్నదీ లెక్కలే లేవు : గోదావరి నది జలాల్లో తెలంగాణకు 968 టీఎంసీల హక్కు ఉన్నా అందులో ఇంతవరకూ ఎంత ఉపయోగించుకున్నామన్న లెక్కలే లేవని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ప్రాజెక్టులపై అప్పులకోసం ఒక ప్రాజెక్టు నీటివాడకం, ఆయకట్టును మరోదాంట్లో చూపించారని, అందువల్ల ఇప్పటివరకూ ఏ ప్రాజెక్టులో ఎంత నీటిని వాడుతున్నారన్న స్పష్టమైన లెక్కలు లేవన్నారు. ఇప్పుడు తాము దాన్ని తేల్చేపనిలో ఉన్నట్లు చెప్పారు. గోదావరి మిగులుజలాలను తుమ్మిడిహెట్టిలో ఉపయోగించుకొనే అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. కృష్ణాజలాల్లో 904 టీఎంసీలు రాష్ట్రానికి రావాలని కోరుతున్నామని, అందులో నికర, మిగులు, వరదజలాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# ట్రంప్ బ్లండర్- భారత్‌కు గోల్డెన్ ఛాన్స్- ఎలా అంటే?

మొదటి పేజీ తరువాయి

శాస్త్రవేత్తలు, వైద్యులు, స్టార్టప్‌ల ఫౌండర్స్‌గా అమెరికాలో సేవలు అందిస్తున్నారు. సిలికాన్ వ్యాలీలో పొందిన అత్యుత్తమ శిక్షణ, గత కొన్నేళ్లలో పొదుపు చేసుకున్న డబ్బులతో వారు భారత్‌లోకి అడుగుపెడతారు. అమెరికా నుంచి తిరిగొచ్చాక హైదరాబాద్, బెంగళూరు, పుణె, గుర్గావ్ నగరాలను వేదికగా చేసుకొని ప్రపంచానికి మనదేశం సత్తాను చూపుతారనే ఆశాభావ విశ్లేషణలు వెలువడుతున్నాయి.

### అమెరికా యూనికార్న్‌ల వెనుక మనోళ్లు

దాదాపు రూ.8,800 కోట్లు విలువ కలిగిన కంపెనీలను యూనికార్న్‌లు అని పిలుస్తారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధిక యూనికార్న్ కంపెనీలు అమెరికాలో ఉన్నాయి. అగ్రరాజ్యంలో దాదాపు 700 యూనికార్న్‌లు పనిచేస్తున్నాయి. చైనాలో 400, భారత్‌లో 100కుపైగా యూనికార్న్‌లు ఉన్నాయి. అంటే ప్రపంచంలోని యూనికార్న్‌లలో సగం యూఎస్‌లోనే ఉన్నాయి. 1990వ దశకం నుంచి ఇప్పటి వరకు పెద్దసంఖ్యలో భారతీయ టెకీలను అమెరికన్ కంపెనీలు భర్తీ చేసుకున్న ఫలితంగానే అమెరికాకు ఇంతపెద్ద విజయం దక్కిందని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. భారత్ సహా పలు దేశాల టెక్ నిపుణుల శ్రమ, అంకితభావం, ఆవిష్కరణల వల్లే అగ్రరాజ్యంలోని ఐటీ, టెక్ కంపెనీలు గత 30 ఏళ్లుగా ఓ వెలుగు వెలుగుతున్నాయి. ప్రస్తుతం అమెరికా స్టార్టప్‌లలోని నాలుగో వంతు కంపెనీల్లో కనీసం ఒక విదేశీ వలసదారుడు వ్యవస్థాపకుడి(ఫౌండర్)గా ఉన్నారు. సిలికాన్ వ్యాలీలోని కంపెనీల్లోనూ సగం మందికిపైగా వ్యవస్థాపకులు విదేశీ వలసదారులే ఉన్నారన్న విషయాన్ని ట్రంప్ గుర్తుంచుకోవాలి. గూగుల్, ఇంటెల్, టెస్లా వంటి లెక్కలేనన్ని ఇతర కంపెనీల పురోగతిలోనూ విద్యార్థి వీసా లేదా హెచ్-1బీపై వచ్చిన విదేశీ వలసదారులే కీలక పాత్ర పోషించారని తెలుసుకోవాలి. టెస్లా, ఎక్స్ (ట్విట్టర్) కంపెనీల అధినేత ఎలాన్ మస్క్ కూడా ఒకప్పుడు హెచ్-1బీ వీసాపైనే అమెరికాకు వలస వచ్చారు.

### బంగారు బాతులను తరిమేసే యత్నం

భారత్ సహా పలు దేశాల టెక్ నిపుణులను బంగారు బాతుల్లా వాడుకొని అమెరికా ఐటీ, టెక్ పరిశ్రమలు కాసుల వర్షాన్ని కురిపించుకున్నాయి. ఇంత కీలకమైన విదేశీ టెక్ నిపుణులతో ముడిపడిన హెచ్-1బీ వీసా ఫీజును ట్రంప్ ఏకంగా రూ.88 లక్షలకు పెంచారు. అంటే వారు అమెరికాకు రాకుండా తలుపులను మూసివేయాలనే దురాలోచనతో ఆయన ఉన్నారు. ట్రంప్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం వల్ల విదేశీ టెక్ నిపుణులను అమెరికా కంపెనీలు రిక్రూట్ చేసుకోవడం కష్టతరమైన అంశంగా మారనుంది. దీనివల్ల భవిష్యత్‌లో గూగుల్, టెస్లా తరహా టాప్ క్లాస్ టెక్ కంపెనీలు అమెరికా అవతల భారత్ లాంటి దేశాల్లో ఏర్పాటయ్యేందుకు అవకాశం కలగనుంది. ట్రంప్ చేష్టల వల్ల ప్రపంచ స్థాయి నిపుణులు, మేధావులను అయస్కాంతంలా ఆకర్షించాలనే అమెరికా లక్ష్యం చెదిరిపోనుంది.

### అందని ద్రాక్షలా గ్రీన్ కార్డ్!

విదేశీ టెక్, ఐటీ నిపుణులకు ఇప్పటివరకు అమెరికా ఏటా 85వేల హెచ్-1బీ వీసాలను జారీ చేస్తూ వచ్చింది. వీటిలో దాదాపు 75 శాతం వీసాలు భారత్‌కే దక్కాయని అంచనా. గత 30 ఏళ్లలో ఈ వీసాల ద్వారా లక్షలాది మంది భారతీయులు అమెరికాకు వెళ్లారు. అక్కడే స్థిరపడాలని భావిస్తున్న చాలామంది ఇండియన్స్ గ్రీన్ కార్డు కోసం అప్లై చేసుకున్నారు. గ్రీన్ కార్డు మంజూరైతే అమెరికాలోనే సెటిల్ కావచ్చు. అయితే అది అంత ఈజీ పనేం కాదు. గ్రీన్ కార్డుకు అప్లై చేసుకొని, ఆమోదం కోసం ఆశగా ఎదురుచూస్తున్న భారతీయుల సంఖ్య దాదాపు 12 లక్షలకుపైనే ఉంటుంది. కొందరి గ్రీన్ కార్డు దరఖాస్తుల వెయిటింగ్ పీరియడ్ 50 ఏళ్లకుపైగా ఉండటం గమనార్హం. హెచ్-1బీ వీసా ఫీజును పెంచే నిర్ణయంతో వీరందరి ఆశలపై ట్రంప్ నీళ్లు చల్లారు. దీంతో ఏం చేయాలి? ఎటువైపు వెళ్లాలి? అనే ప్రశ్నలకు సమాధానాలను వెతుకుతూ చాలా మంది భారతీయులు అయోమయంలో పడిపోయారు.

### 'వర్క్ ఫ్రం ఎనీవేర్' అవకాశం ఉందిగా!

ఇప్పుడు అమెరికాలోని భారతీయులకు గ్రీన్ కార్డ్ కంటే, హెచ్-1బీ వీసా అంశమే చాలా ముఖ్యమైంది. ఏటా రూ.88 లక్షల భారీ ఫీజును చెల్లిస్తూ పెద్దసంఖ్యలో విదేశీ టెక్ నిపుణులను అమెరికా కంపెనీలు దీర్ఘకాలం పాటు భరించలేవు. ఇక ఇదే సమయంలో భారతీయ టెక్, ఐటీ నిపుణులను వదులుకునేందుకు అగ్రరాజ్యంలోని చాలా కంపెనీలు ఇష్టపడవు. ఇందులో భాగంగా అవి కరోనా సంక్షోభ కాలం తరహాలో వర్క్ ఫ్రం ఎనీవేర్‌ను అమల్లోకి తేవచ్చు. భారత్‌లోని గుర్గావ్, బెంగళూరు, పుణె, హైదరాబాద్ వంటి నగరాల నుంచి రిమోట్‌గా పనిచేసే అవకాశాన్ని కల్పించవచ్చు. అంటే ఇండియన్స్ స్వదేశానికి తిరిగొచ్చాక కూడా చేతినిండా పని దొరికే సూచనలు ఉన్నాయి. ఒకప్పుడు అమెరికా హెచ్-1బీ వీసాలు తగ్గిపోతే, కాంట్రాక్టులు పోతాయని భారతీయ ఐటీ కంపెనీలు భయపడేవి. ఇకపై ఆ ఆందోళన అక్కర్లేదని మార్కెట్ పరిశీలకులు అంటున్నారు. నిపుణులు, ఇంజినీర్లు, మేధావులు ఎక్కడుంటే అక్కడి నుంచే టెక్, ఐటీ కంపెనీల కార్యకలాపాలు జరుగుతాయి. అమెరికా వీసాలు తగ్గిపోతే, భారతీయ ఐటీ కంపెనీలు సైతం స్వదేశం నుంచే కార్యకలాపాల వేగాన్ని పెంచుతాయి. వాటికి భౌతికంగా అమెరికాలోని ఆఫీసులు మాత్రమే దూరమవుతాయి. కానీ జూమ్ కాల్స్, ఏఐ పైప్‌లైన్‌లు నిత్యం తెరిచే ఉంటాయి. చురుకైన మానవ వనరులు ఎలాగూ ఇండియాలోనే లభిస్తాయి.

### స్టార్టప్‌లతో ఇండియన్ టెకీలు తడాఖా చూపే ఛాన్స్?

అమెరికా నుంచి తిరిగొచ్చే ఇండియన్ టెకీల్లో కొందరు స్టార్టప్‌ల స్థాపనకు నడుం బిగించే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో వారు ప్రపంచ మార్కెట్లు, పెట్టుబడి మార్గాలు, సప్లై చైన్లు వంటి విభాగాల్లో తమకున్న సుదీర్ఘ అనుభవాన్ని వినియోగిస్తారు. భారత్‌లో స్వేచ్ఛగా, డైనమిక్‌గా జీవితాలను ముందుకు తీసుకెళ్తారు. ఒకవేళ ఒక్కసారిగా వేలాది మంది టెకీలు కంపెనీలను ప్రారంభించడానికి కసరత్తును మొదలుపెడితే మన దేశంలో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. అనుభవం కలిగిన టెకీలు ఏర్పాటు చేసే ఈ కంపెనీల్లో కొన్ని రాబోయే దశాబ్ద కాలంలో యూనికార్న్‌లుగా ఎదిగే ఛాన్స్ ఉంటుందని పరిశీలకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తద్వారా 2035లోగా భారత్‌లోని యూనికార్న్‌ల సంఖ్య రెట్టింపు అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు భారత్ రెడీగా ఉండాలని, సరైన సందర్భం కోసం సహనంతో వేచి చూడాలని సూచిస్తున్నారు. ఈ అంచనాలే నిజమైతే డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక తప్పుడు నిర్ణయం వల్ల భారతదేశ జీడీపీ 1 శాతం పెరుగుతుందని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### భారత్? పురోగతికి సువర్ణావకాశం!

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజు పెంపు అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ తెలిపారు. ట్రంప్ విధించిన లక్ష డాలర్ల ఫీజు కారణంగా అమెరికాలో ఆవిష్కరణలు తగ్గిపోతాయని చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. విదేశీ నిపుణులకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, స్టార్టప్‌లు, పేటెంట్లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గురుగ్రామ్‌కు వచ్చేస్తాయని అమితాబ్ కాంత్ రాసుకొచ్చారు. తద్వారా భారత్‌లో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు అందుబాటులోకి వచ్చి వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహద పడే అవకాశం ఉందన్నారు. ట్రంప్ నిర్ణయం భారత్‌కు టార్బోఛార్జి లాంటిందని అమితాబ్ కాంత్ తెలిపారు.

### ట్రంప్ నిర్ణయంతో అమెరికాకే ముప్పు!

హెచ్1బీ వీసాల దరఖాస్తు ఫీజును భారీగా పెంచడంపై అమెరికా చట్టసభ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం అనాలోచితంగా ఉందని, ఐటీ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ఇన్నాళ్లు విదేశీ నిపుణుల రాకతో నూతన ఆవిష్కరణలు జరిగి తద్వారా పరిశ్రమలు ప్రారంభమై లక్షలాది మంది అమెరికన్లు ఉపాధి పొందేవారని చెబుతున్నారు. ట్రంప్ తాజా నిర్ణయంతో పలు రంగాల్లో అస్థిరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు ఇతర దేశాలు పోటీపడుతున్న తరుణంలో ఇలాంటి నిర్ణయం వెలువడటం విచారకరమని అమెరికా కాంగ్రెస్ చట్టసభ సభ్యుడు రాజా కృష్ణమూర్తి అన్నారు. లోపాలుంటే ఇమ్మిగ్రేషన్ వ్యవస్థను ఆధునీకరించి ఉత్తమ విధానాన్ని తీసుకురావడం సమస్యకు పరిష్కారమని సూచించారు. విదేశీ నిపుణుల రాకను నియంత్రిస్తే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని చెప్పారు. హెచ్1బీ వీసాదారులే చివరకు గ్రీన్ కార్డు పొంది చిన్నపాటి పరిశ్రమలను స్థాపించి అమెరికన్లకు ఉపాధి కల్పిస్తున్నారని రాజా కృష్ణమూర్తి గుర్తు చేశారు.

### అమెరికాలో సంక్షోభం తప్పదు!

హెచ్1బీ వీసా ఫీజు పెంపు వల్ల అమెరికా సాంకేతిక రంగంలో సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని జో బైడెన్‌కు సలహాదారుగా వ్యవహరించిన అజయ్ భూటోరియా తెలిపారు. హెచ్1బీ విధానం ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులను ఆకర్షించి అమెరికాలో నూతన ఆవిష్కరణలకు ఆజ్యం పోషిందని చెప్పారు. విదేశీ నిపుణులపై ఆధారపడే స్టార్టప్‌లు తాజా నిర్ణయంతో తమ కార్యకలాపాలను నిలిపివేసే ప్రమాదం ఉందని అజయ్ భూటోరియా హెచ్చరించారు. సిలికాన్ వ్యాలీ నుంచి విదేశీ నిపుణులు తరలిపోతే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడుందని అన్నారు. సిలికాన్ వ్యాలీ బిలియన్ డాలర్ల కొద్ది సంపదను అమెరికా వ్యవస్థకు సమకూరుస్తుండటమే అందుకు కారణమని తెలిపారు. ట్రంప్ నిర్ణయంతో విదేశీ నిపుణులు అమెరికాకు పోటీగా ఉన్న కెనడా, ఐరోపా దేశాలకు వెళ్లిపోయే అవకాశం ఉందన్నారు. వీసా ఫీజు పెంపు కన్నా మెరిట్ ఆధారంగా ఉద్యోగులను నియమించుకునే విధానాన్ని తీసుకురావడం ఉత్తమని అజయ్ భూటోరియా అభిప్రాయపడ్డారు.

# సంపాదకీయం

## వక్ఫ్ గ్రహణంలో భారత్ కీర్తి చంద్రికలు

భారత జాతీయ చట్టసభ పార్లమెంటు ఆమోదించిన ఒక చట్టంలోని వొక నిబంధనను సుప్రీంకోర్టు గానీ లేదా హైకోర్టు గానీ కొట్టివేస్తే అది ప్రభుత్వానికి గానీ, పార్లమెంటు సభ్యులకు గానీ ప్రతిష్ఠాకరమేనా? శాసన నిర్మాణ బాధ్యతలను వారు నిర్వర్తించిన తీరును ఆక్షేపించడమే కాదూ ఆ న్యాయ నిర్ణయం? ఒక బిల్లులోని నిబంధనలు రాజ్యాంగ నిర్దేశాలకు విరుద్ధంగా ఉన్నట్టయితే శాసన నిర్మాతలు ఆ బిల్లును తప్పక వ్యతిరేకిస్తారు. అయినా ప్రభుత్వం ఆ బిల్లును పార్లమెంటులో మళ్లీ ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకోవచ్చు. అయినా ఉన్నత న్యాయస్థానాలు అంతిమంగా ఆ బిల్లును కొట్టివేస్తే అది ప్రభుత్వానికి ఎంత అవమానం, ఎన్ని తలవంపులు?! అంతకంటే అధ్వానకరమైన పరిస్థితిని పరిశీలనలోకి తీసుకోండి: పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు తీవ్ర వ్యతిరేకత వస్తుంది. అప్పుడు ఆ బిల్లును సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ)కి పరిశీలనకు నివేదిస్తారు. జేపీసీలోని పలువురు సభ్యులు ఆ బిల్లు పట్ల తమ తీవ్ర అసమ్మతి తెలుపుతారు. పార్లమెంటు ఆమోదించేందుకు ఆ బిల్లు అర్హమైనది కాదని స్పష్టం చేస్తారు. సభ్యుల ఆక్షేపణలు, అభ్యంతరాలను తోసిపుచ్చి ప్రభుత్వం ఆ బిల్లును ఆమోదింప చేసుకుంటుంది. ఆ తరువాత ఉన్నత న్యాయస్థానాలు ఆ బిల్లులోని నిబంధనలను కొట్టివేయడమో లేక వాటి అమలును తాత్కాలికంగా నిలిపివేయడమో చేస్తాయి. ప్రభుత్వానికి ఇంతకంటే ఘోరమైన అవమానం మరేముంటుంది? న్యాయ మంత్రిత్వశాఖ విధి నిర్వహణా దక్షత ఎంత సమర్థంగా ఉన్నదో అది తెలియజేస్తుంది! ఇదీ వక్ఫ్ (సవరణ) చట్టం%-%2025 కథ. సెప్టెంబర్ 15, 2025న ఆ చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై సుప్రీం స్టే విధించింది. అయినప్పటికీ ప్రభుత్వం గంభీరంగా తనను తాను అభినందించుకున్నది. 'ముస్లిమ్ పర్సనల్ లా'లోని ప్రధాన భాగాన్ని సంస్కరించేందుకు తాము చేసిన ప్రయత్నాలను సుప్రీంకోర్టు ఆమోదించిందని ప్రభుత్వం చెప్పుకున్నది. పార్లమెంటులో లేవనెత్తిన అనేక ప్రశ్నలను ఏప్రిల్ 5, 2025న ఇదే కాలమ్‌లో నేను రాసిన వ్యాసం ('ముస్లింలపై మరో దాడి!')లో ప్రస్తావించాను. విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి సమాధానాలు రాలేదు. ఆ బిల్లులోని వివిధ నిబంధనలను ప్రభుత్వం మొండిగా సమర్థించుకున్నది అయితే మా ప్రశ్నలకు సుప్రీంకోర్టు మధ్యంతర సమాధానాలు ఇచ్చింది: వక్ఫ్ సవరణ చట్టం కింద 'ఒక వక్ఫ్‌ను సృష్టించే వ్యక్తి తాను కనీసం ఐదు సంవత్సరాలుగా ఇస్లాంను అనుష్ఠానిస్తున్నానని నిరూపించుకోవాలి'. తాను ఇస్లాంను అనుసరిస్తున్నానని ఒక వ్యక్తి ఎలా 'నిరూపించాలి' అని మేము ప్రశ్నించాము. చట్టంలోని 3వ సెక్షన్‌లో 'ఆర్' అనే నిబంధనపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటించే ముందు ఐదేళ్ల పాటు ఇస్లాం మతాన్ని అనుసరించి ఉండాలన్న షరతుకు కొత్త నియమాలు రూపొందించేంతవరకు ఈ స్టే వర్తిస్తుందని కోర్టు పేర్కొంది. ఆ షరతుకు వర్తించే నియమాలను రూపొందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉన్నది. ఇతర మతాల పర్సనల్ లాస్ (వివాహం, ఆస్తుల వారసత్వం మొదలైన కొన్ని వ్యక్తిగత విషయాలకు సంబంధించి ఆయా వ్యక్తులకు సంబంధించిన మతాచారం ప్రకారం వర్తించే శాసనపరంగా గుర్తింపు కలిగిన నియమ నిబంధనలు)లో ఇటువంటి నిబంధనేదీ లేదు. వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తి ప్రభుత్వ ఆస్తి అవునో కాదో అనేది నిర్ణయించడానికి జిల్లా మెజిస్ట్రేట్‌కు అధికారం ఉన్న సెక్షన్‌ను కూడా సుప్రీంకోర్టు నిలిపివేసింది. పౌరుల వ్యక్తిగత హక్కులపై నిర్ణయం తీసుకోవడానికి జిల్లా మెజిస్ట్రేట్‌కు అనుమతి లేదని తెలిపింది. అది అధికారాల వికేంద్రీకరణను ఉల్లంఘిస్తుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నిర్దిష్ట వక్ఫ్ ఆస్తి 'ప్రభుత్వ ఆస్తి అవునో కాదో నిర్ణయించేందుకు నియుక్తుడైన అధికారి నిర్ణయం తీసుకునేవరకు ఆ ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించకూడదు. అది ప్రభుత్వ ఆస్తి అని ఆ అధికారి నిర్ణయిస్తే ఆ ప్రకారం అతడు రెవెన్యూ రికార్డులను సవరించాలి? అని చట్టం నిర్దేశించింది. అయితే ఇది తన సొంత వ్యవహారంలో ప్రభుత్వమే న్యాయమూర్తి పాత్ర వహించడం కాదా అని మేము ప్రశ్నించాము. సెక్షన్ 3సి లోని సబ్ సెక్షన్లు 2, 3, 4పై సుప్రీంకోర్టు స్టే విధించింది.

# నైపుణ్యానిదే భవిత



చాన్నాళ్ల క్రితం 'మీ పిల్లల్ని ఏం చదివిద్దామనుకుంటున్నార'ని తల్లిదండ్రుల్ని అడిగితే వైద్య విద్యనో, సాంకేతిక విద్యనో సమాధానంగా వచ్చేది. 90వ దశకానికల్లా సాంకేతిక విద్యే తారక మంత్రమైంది. పట్టా రావటానికి ముందే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఖాయమయ్యేది మరి. ఇప్పుడంతా తారుమారైంది. సాంకేతిక విద్య కిక్కిరిసి అవకాశాలు అంతంత మాత్రం అయ్యాయి. చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాలగురించి అడగటం మొదలైంది. ప్రస్తుతం కృత్రిమ మేధ(ఏఐ)లో నైపుణ్యం ఏమిటన్నదే ప్రధాన ప్రశ్నగా మారింది. దశాబ్దం క్రితం నైపుణ్యాల విషయంలో మన సాంకేతిక పట్టభద్రులు వెనకబడి ఉన్న మాట వాస్తవమే అయినా ఇప్పుడంతా మారిందని తాజాగా విడుదలైన 'ఇండియా స్కిల్స్ నివేదిక 2025' చెబుతోంది. దాని ప్రకారం 54.8 శాతం మంది పట్టభద్రులు ఉద్యోగార్హులు. చూడటానికి ఇది ఎక్కువేం కాదన్న అభిప్రాయం కలగొచ్చు. కానీ పదేళ్ల క్రితంతో పోలిస్తే ఇది 20 పాయింట్లు అధికం. గతేడాదితో పోల్చినా మూడు పాయింట్లు అధికం. విద్యారంగానికీ, పారిశ్రామిక రంగానికీ అనుసంధానం పెరగటం వల్ల ఇదంతా సాధ్యమైందని ఆ నివేదిక అంటున్నది. ముఖ్యంగాఇంటర్న్‌షిప్‌లు విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాలనిచ్చి వారిని ఉద్యోగాలకుసంసిద్ధం చేస్తున్నాయని చెబుతోంది. కానీ ప్రభుత్వాలు విద్యకు ఇవ్వాల్సినంత ప్రాము ఖ్యత ఇస్తున్నాయా? ఫీజు రీయింబర్స్‌మెంటువంటి పథకాలను పకడ్బందీగా అమలు చేసి పేద పిల్లలకు సాంకేతిక విద్య అందుబాటులోకి తెస్తున్నాయా? మన సాంకేతిక విద్యారంగం ప్రపంచ శ్రేణితో పోటీ పడాలంటే మరింత వేగంగా కదలాల్సి ఉంటుంది. అందులో అన్ని వర్గాల భాగస్వామ్యం పెంచాల్సి ఉంది. ఈమధ్యే విడుదలైన నాల్‌స్కేప్ సంస్థ నివేదిక 2028 నాటికి తయారీ రంగ పరిశ్రమలో సాంకేతిక నైపుణ్య లేమి వల్ల ప్రపంచ వ్యాప్తంగా 24 లక్షల ఉద్యోగాలు ఖాళీగా మిగిలిపోతాయని తెలిపింది. దీన్ని సరిదిద్దకపోతే 2030 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక నష్టం తప్పదని హెచ్చరించింది. తయారీ రంగంలో అత్యధిక పరిశ్రమలు ఉద్యోగార్థుల చదువుతోపాటు వారికున్న భిన్న రకాల నైపుణ్యాలేమిటని చూస్తున్నాయి. ముఖ్యంగా ఏఐ ఆధారిత సామర్థ్యాలు, సీఎన్‌సీ ఆపరేషన్స్, ఆటోమేషన్ సిస్టమ్స్ ఇంటెగ్రేషన్, డేటా ఎనలిటిక్స్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీస్, హ్యూమన్%-%మెషీన్ ఇంటర్‌ఫేస్ డిజైన్ వగైరాలకు అపారమైన డిమాండ్ ఏర్పడబోతోంది. సాఫ్ట్‌వేర్ రంగంలో క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్ వగైరాలు అవసరమవుతాయి. సిబ్బందికుండే నైపుణ్యాలే విజయానికి బాటలు వేస్తాయి గనుక ఎంపికలో వాటినే ప్రధానంగా చూస్తామని 94 శాతం సంస్థలంటున్నాయి. అవసరాలకు అనుగుణంగా తగిన నైపుణ్యాలను పెంపొందించుకునే వారికే, ప్రపంచ స్థాయిలో పోటీపడగల వారికే ఏ పరిశ్రమల్లోనైనా ఉద్యోగాలు భద్రంగా ఉంటాయన్నది ఆ నివేదిక సారాంశం. కానీ మన సాంకేతిక విద్య ఈ స్థాయికి చేరుకుందా... విద్యాసంస్థలు ఇందుకనుగుణమైన సాంకేతికతను విద్యార్థులకు సమర్థంగా అందించగలుగుతున్నాయా అనే సందేహాలున్నాయి. మన దేశానికుండే ప్రత్యేకతేమంటే ప్రస్తుతం ఇక్కడ పనిచేయగలిగిన సత్తా గల (15%-%64 యేళ్ల మధ్య) జనాభా 99 కోట్ల 47 లక్షలకు చేరుకుంది. ఇది చైనాకన్నాఅధికం. 2030 వరకూ ఏడాదికి కోటి మందికి పైగా దీనికి జమ అవుతారు. భిన్నరంగాల్లో మెరుపు వేగంతో దూసుకొస్తున్న ఏఐకి సంబంధించిన బహుముఖ నైపుణ్యాలను ఒడిసిపట్టుకోవటంలో వెనకబడితే వీరందరికీ మెరుగైన ఉద్యోగాల కల్పన అసాధ్యమవుతుంది. ఐటీ, ఆరోగ్య రంగం, హరిత ఇంధన రంగం వగైరాల ద్వారా2030 నాటికి ప్రపంచ ఆర్థిక రంగానికి 50,000 కోట్ల డాలర్ల అదనపు సంపద జమవుతుందని అంచనా. ఈ సంపదలో మన వాటా చెప్పుకోదగ్గ స్థాయిలో ఉండాలంటే మెరికల్లాంటి నిపుణుల సైన్యం తయారు కావాలి. సాంకేతిక కళాశాలల తీరుతెన్నుల్నిసంపూర్ణంగా మార్చాలి. నిరుపేద గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి. ఊకదంపుడు ఉపన్యాసాలు కాదు, ప్రభుత్వాలు ఫీజురీయింబర్స్‌మెంట్ వంటివిసక్రమంగా అమలు చేయాలి. అప్పుడే అన్ని వర్గాల పిల్లలూ ఈ అభివృద్ధిలో భాగస్వాములవుతారు.

# భీమన్న.. భీమకవి.. భీమలింగేశ్వర స్వామి

ఇటీవల కాకినాడ దగ్గర వాకాడ వెళ్లినప్పుడు ఆప్రాంత ప్రముఖులు, మాజీ సర్పంచ్ పట్టాభిరామయ్య... మా ఊరులో వేములవాడ భీమకవి ఆలయం ఉంది వెళ్దాం... రండి అన్నారు. తెలంగాణలో వేములవాడ ఉంది ఇక్కడ కూడా ఉందా.. అని అడిగా. భీమకవి వారికి ఇక్కడ ఆలయం ఏంటీ? అని ఆరా తీస్తే ఎన్నో విషయాలు చెప్పారు. ఆ మహానుభావుడిది మా స్వగ్రామం వేములవాడే అని చెబుతూ.. శ్రీ భీమలింగేశ్వర స్వామిగా వారిని కొలుస్తున్నాం రండి అంటూ ఆ స్వామి వారిని దర్శించుకొనేందుకు ఆ పల్లెటూరు తీసుకెళితే ఎన్నో అనుభూతులు మూటకట్టుకున్నా...

**అలైన్‌మెంట్ వికారాబాద్‌కు జీవన శాసనమా?**

**మరణ శాసనమా?**

**తొలితరం తెలుగు కవి..**

వేములవాడ భీమకవి తొలితరం తెలుగు కవి. ఈయన కాలం గురించి , స్థలం గురించి స్పష్టమైన సమాచారం లేదు. భీమకవి దక్షరామం (ప్రస్తుతం ద్రాక్షారామం కోనసీమ జిల్లా) భీమేశ్వరస్వామి వరప్రసాదంగా జన్మించిన భీమన్న అనే భీమకవి నాలుకపై వాగ్దేవి బీజాక్షరాలు లిఖించడంతో అమోఘ కవితాశక్తిని కలిగి ఉండేవారట. తన జీవిత తొలిదశలో కవీశ్వరునిగా, మలిదశలో దైవాంశసంభూతుడిగా ఆరాధ్య దైవంగా మారి రాయలసీమలోని అనంతపురం జిల్లా గడేకల్లులో భీమలింగేశ్వరస్వామిగా జీవసమాధి చెందారు.

**నేపాల్ జెన్-జడ్ నిరసనలు ఓ వార్నింగ్ బెల్..**

**మేలుకోకుంటే అంతే!**

**ఎక్కడివాడైనా.. అందరివాడు..**

భీమకవి ద్రాక్షరామ భీమేశ్వరస్వామి వరప్రసాదంతో రాజులు, చక్రవర్తులకు మార్గనిర్దేశం చేయడంతో పాటు వారికి విజయాలను చేకూర్చడం, తనను కోరి వచ్చిన భక్తుల కష్టాలను తొలగించి భీమలింగేశ్వరస్వామిగా వినుతికెక్కారు. మరోవైపు తెలంగాణలోని సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమకవిది జన్మస్థలం అని.. వేములవాడ రాజరాజేశ్వరి ఆలయం సమీపంలో భీమేశ్వర ఆలయం ఉండటం అక్కడే వారి జన్మ స్థలమని కొందరు పరిశోధకులు చెబుతున్నారు.



భీమన్నగా, భీమకవిగా, భీమలింగేశ్వరస్వామిగా తెలుగు, కన్నడ ప్రాంతాలను పునీతం చేసిన ఆ మహనీయుడు అన్ని ప్రాంతాల వారికి ఆరాధ్యదేవుడయ్యాడు.

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఈ సవాళ్లు దాటేనా..?**

**ఇక్కడే జీవసమాధి..**

అనంతపురం జిల్లా గడేకల్లులో వేములవాడ భీమలింగేశ్వర స్వామి అక్కడ ఎందరో భక్తుల కష్టాలను తొలగించి ఎన్నో మహిమలను ప్రదర్శించారు. స్వామి వారు అక్కడే జీవసమాధి చెందడంతో గడేకల్లులో జీవ సమాధి మఠం నిర్మించారు. ప్రతి యేడాది ఆషాడ శుద్ధ పౌర్ణమినాడు ఆరు రోజులపాటు పెంచలపాడులో స్వామి వారి రథోత్సవాలు, ప్రతి శ్రావణ పంచమి నాడు స్వామి వారి జన్మోత్సవాలు, వేడుకలు గడేకల్లు, బెల్డోణ గ్రామంలో ఘనంగా జరు గుతున్నాయి. కర్నాటకలోని బళ్లారితో పాటు పలు ప్రాంతాలలో భీమకవిని భీమలింగేశ్వర స్వామిగా కొలుస్తూ ఆరాధిస్తున్నారు.

**జగన్‌పై అనర్హత వేటుకూ సిద్ధపడతారా..?**

**భీమకవిగా ఎన్టీఆర్ సినిమా!**

గడేకల్లులోని స్వామి వారి ఆరాధకులు కాకినాడ దగ్గరలోని వేములవాడ గ్రామం వారిని ప్రోత్సహించి పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో దాతల సహాయంతో భీమకవికి ఆలయం నిర్మింప చేయించారు. ఇక్కడ నిత్యపూజలు, ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 1976లో ఎన్టీఆర్ ప్రధాన పాత్రధారిగా వేములవాడ భీమకవి సినిమా కోసం ఈ ప్రాంతంలో పరిశోధనలు చేయించారు. తెలుగు రాష్ట్రాల్లో ఒక మహాకవికి ఈ స్థాయిలో ఇన్ని ప్రాంతాల్లో ఆలయాలు ఉండటం, వైభవోత్సవాలు జరగడం విశేషం. భీమన్నగా, భీమకవిగా, భీమలింగేశ్వర స్వామిగా తెలుగు, కన్నడ ప్రాంతాలను పునీతం చేసిన ఆ మహనీయుడు అన్ని ప్రాంతాల వారికి ఆరాధ్య దేవుడయ్యాడు.

# ఉద్యోగాలియ్యలేకే అప్పీల్‌కు



కొంతమంది రాజకీయ నాయకులు, కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు రెచ్చగొట్టడం వల్లే నిరుద్యోగులు పోటీ పరీక్షల నిర్వహణపై ఆందోళనలు చేస్తున్నారని, కోర్టులకు వెళ్తున్నారని విద్యార్థులపై నిందలు వేసిన సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు. గ్రూప్-1 పరీక్ష మెయిన్స్‌లో అవకతవకలు జరిగాయని, మెయిన్స్ జవాబు పత్రాలను మళ్లీ దిద్దాలని, అలా వీలుకాని పక్షంలో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని హైకోర్టు టీజీపీఎస్సీని ఆదేశించిన విషయం విదితమే. ఫలితంగా గ్రూప్-1 పోస్టుల నియామక ప్రక్రియ మళ్లీ మొదటికి వచ్చినట్టయింది. ఉద్యోగ ప్రాధాన్యాల ప్రకారం.. గ్రూప్-1 నియామకాల తర్వాతే గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులను భర్తీ చేయాల్సి ఉండటంతో వాటి నియామకాలు కూడా ఆగిపోయినట్టే. కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం, నిర్లక్ష్యం, సీఎం రేవంత్ మొండి వైఖరి కారణంగానే ఈ పరిస్థితి తలెత్తింది. వాస్తవానికి గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించిన తర్వాత జీవో 29 కింద అభ్యర్థుల ఎంపిక, స్పోర్ట్స్ కోటా వాళ్లకు చివరి క్షణంలో సమాచారం ఇచ్చి మెయిన్స్‌కి పిలవడం ఇలా అనేక అంశాలు అభ్యర్థుల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తించాయి. అయినప్పటికీ టీజీపీఎస్సీ జాగ్రత్తపడలేకపోయింది. తన విశ్వసనీయతను నిలుపుకొనే ప్రయత్నం చేయలేకపోయింది. దీని వెనుక ఏదైనా రాజకీయ శక్తులున్నాయేమో తెలియదు. కానీ, తుది ఫలితాల్లో ఒకటి, రెండు సెంటర్ల నుంచే ఎక్కువ మందికి టాప్ ర్యాంకులు రావడంతో ఉద్యోగాలను అమ్ముకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో పాటు, అర్హత లేని వారితో పేపర్లు దిద్దించారని, తెలుగు మీడియం వాళ్లకి మార్కులు తక్కువగా వేశారని ఇలా ఎన్నో వివాదాలు ముందుకువచ్చాయి. చాలామంది అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండానే 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పుకొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో హైకోర్టు తీర్పుతో అయినా చలనం వస్తుందా? నిరుద్యోగుల సమస్యలను రేవంత్ ఇప్పటికైనా అర్థం చేసుకుంటారా? అంటే.. ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లాలన్న టీజీపీఎస్సీ నిర్ణయంతో.. 'అలాంటిదేమీ లేదు. మీరు ఉద్యోగాలపై ఆశలేమీ పెట్టుకోకండి' అన్నట్టే ఉన్నది. తాజా తీర్పుపై టీజీపీఎస్సీ అప్పీల్‌కు వెళ్తే ఆ కేసు మరో ఏడాది పాటు నడుస్తుంది. అంటే అప్పటివరకు ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టరన్నమాట. ఏమైనా అంటే 'కేసు కోర్టులో ఉంది కదా.. మేమేం చేస్తాం' అని ప్రభుత్వం తప్పించుకుంటుంది. ఉద్యోగ నియామకాలు చేపట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వ కుటిల బుద్ధిని తెలంగాణ సమాజం, ముఖ్యంగా యువత గమనిస్తున్నది. గ్రూప్-1 కోసం ఎంతో మంది తమ ఉద్యోగాలను వదిలిపెట్టుకొని ప్రిపేర్ అయ్యారు. చాలామంది పెండ్లి కూడా వాయిదా వేసుకున్నారు. ఉద్యోగం కోసం ఏండ్ల తరబడి ఒక తపస్సులా కష్టపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిరుద్యోగులను, వారి సమస్యలను తన రాజకీయ నిచ్చెన ఎక్కడానికి మెట్లుగా వాడుకున్న రేవంత్ రెడ్డి.. ఇలాంటి బాధలను అర్థం చేసుకునే పరిస్థితిలో లేనట్టున్నారు. ఆయనకు సీఎం సీటు కావాలంతే. అది చిక్కింది. అందుకే నిరుద్యోగులు ఎంత బాధపడుతున్నా, జాబ్ క్యాలెండర్ కోసం ఎదురుచూసీ చూసీ నిరాశ చెంది సొంతూళ్లకు వెళ్లి కూలీ పనులు చేసుకుంటూ, మళ్లీ నోటిఫికేషన్లు ఎప్పుడేస్తారా? అని కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న యువత ఆందోళన ఆయనకు అర్థం కాదు. మీదికెళ్లి ఆయన బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తున్నారు. ఆయన మొండి వైఖరి ఇలాగే కొనసాగితే ఆ యువతే రేవంత్ కూర్చున్న కుర్చీని లాగి ఆయన్ను కూలదోసే రోజు ఎంతో దూరంలో లేదు. మెయిన్స్ రద్దయిన నేపథ్యంలో తర్వాత ఏం జరుగుతుందోనని మెయిన్స్ అభ్యర్థులు, ఇప్పటికే ఉన్న నోటిఫికేషన్ల నియామకాలు పూర్తై కొత్త నోటిఫికేషన్లు ఎప్పుడు ఇస్తారా? అని మిగతా అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో రేవంత్ సర్కారు నిర్ణయాత్మకంగా వ్యవహరించాలే తప్ప కోర్టులు, కేసులు, అప్పీళ్లు అంటూ కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు. మెయిన్స్ పరీక్షలను మళ్లీ నిర్వహించడమో, లేకపోతే ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ వేయడమో చేయాలి. ఆ తర్వాత బీఆర్ఎస్ హయాంలోనే వేసిన గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్ల ప్రకారం పోస్టులను భర్తీ చేయాలి. అనంతరం జాబ్ క్యాలెండర్ వేయాలి.

## చంద్రబాబు నాయుడు సతీమణినిభువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పిటిసి లతా రెడ్డి




పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** విజయవాడలోని సీఎం చంద్రబాబు నివాసంలో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ని పులివెందుల జడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.లి ఈ సందర్భంగా నారా భువనేశ్వరి లి మాట్లాడుతూ, "పులివెందుల ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి, ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయండి. అభివృద్ధి ద్వారా అందరి నమ్మకాన్ని మరింత బలపరచండి. ఈ గెలుపు మీకే కాకుండా పులివెందుల ప్రజలకూ గర్వకారణం అయ్యింది." అని అభినందనలు తెలిపారు.వాటిలో బాగంగా లిపులివెందుల జడ్పీటీసీ లిలిమారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ: "పులివెందుల ప్రజల ఆశీస్సులతోనే ఈ విజయాన్ని సాధించగలిగాను. నారా భువనేశ్వరి అందించిన ప్రోత్సాహం, ఆశీర్వాదాలు నాకు మరింత బాధ్యతను కల్పించాయి. ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. అభివృద్ధి సాధనకై నిరంతరం కృషి చేస్తాను." అన్నారు.

## బెంగుళూరులో రేన్పర్ 11వ అంతర్జాతీయ సదస్సు

### సైన్స్ విభాగంలో లయోలా కాలేజ్ ప్రొఫెసర్ కి రెండవ బహుమతి



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** బెంగళూరులోని రేవా యూనివర్సిటీలో సెప్టెంబర్ 17 నుండి 19 వరకు నిర్వహించిన రేన్పర్ 11వ అంతర్జాతీయ సదస్సు సైన్స్ విభాగంలో పులివెందుల లయోలా కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ ఉదయ్ కిరణ్ రెండవ బహుమతిని అందుకున్నారు. రీజనల్ నెట్వర్క్ ఆన్ పావర్టీ ఎరాడికేషన్ మరియు యూనివర్సిటీ మలేషియా కెలాంటన్ సెక్రటేరియట్ గా నిర్వహించిన సదస్సులో ఆసియా ఖండానికి చెందిన 9 దేశాల నుండి శాస్త్రవేత్తలు పాల్గొనగా, దాదాపు 200 పరిశోధనా పత్రాల ప్రదర్శన కొనసాగగా లైఫ్ సైన్స్ విభాగం %-% అధ్యాపక వర్గం కేటగిరీలో రెండవ బహుమతిని లయోలా డిగ్రీ కాలేజ్, పులివెందుల, వైఎస్సార్ జిల్లా, జూలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వి. ఉదయ్ కిరణ్ అందుకున్నారు. ఈ అవార్డును ప్రొ. డాటో డా. ఇబ్రహీం చె ఒమర్ (మలేషియా యూనివర్సిటీ కెలాంటన్ మాజీ వైస్ ఛాన్సలర్) మరియు ప్రొ. అలోయ్సియస్ మా. ఎ. మారనన్ ( షాన్ బేడ యూనివర్సిటీ ఫిలిప్పీన్స్) అందజేశారు. డా. వి. ఉదయ్ కిరణ్ ప్రతిష్టాత్మక విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప ,సహచర అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల శాస్త్రవేత్తలు రేవా యూనివర్సిటీ మేనేజ్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా బ్రహ్మోత్సవములు చూతము రారండి




సింహాద్రిపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** సింహాద్రిపురం గ్రామ పరిధిలో ఆశ్వీజ మాసం శుద్ధ పక్ష పాడ్యమి నుండి ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షమి వరకు జరుగు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దసరా బ్రహ్మోత్సవం వేడుకలకు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో హాజరై దేవదేవుని కరుణాకటాక్షములు పొందాలని పిలుపునిచ్చారు. దసరా బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతినిత్యం మహాగణపతి స్వామి వారి మూలవిరాట్ కు పంచామృతాభిషేకం మరియు నూతన వస్త్రాలంకరణ అష్టోత్తర మంత్రపుష్ప నిరాజనములు గణపతి హోమం తదితర నిత్య కార్యక్రమంలో పాటు బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు దేవదేవుడు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనం ఇచ్చునని అదేవిధంగా దసరా రోజు స్వామివారి కల్యాణోత్సవములు, అన్నదాన కార్యక్రమములు మరియు గ్రామోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారని కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందవలెనని ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.

## సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్నఆంజనేయునికి విశేష పూజలు



సింహాద్రిపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృతాభిషేకం, సహస్రనామా ర్చన, అష్టోత్తర శతనామావళి, ఆకు పూజ, దళిత పూజ కైకర్యాల అనంతరం ఆంజ నేయ స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పండితులు మాట్లాడుతూ, సింహాద్రిపురం గ్రామంలో ఎంతో పురాతనమైన ఈ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం మంగళవారం విశేష పూజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని అందులో భాగంగా శనివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు శ్రీనివాసచార్య భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నారాయణ కళాశాల నందు ఘనంగా ముందస్తు దసరా వేడుకలు



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** స్థానిక నారాయణ పాఠశాల నందు ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ జి ఎమ్ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని ముందుగా అమ్మవారికి పులా మాల వేసి కొబ్బరికాయ కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ఈ దసరా పండుగ యొక్క విశిష్టత గురించి వివరించి ఒక్కొక్క రోజు అమ్మవారు మనకు తొమ్మిది రూపాల్లో దర్శనము ఇస్తుందని వివరించారు ప్రతి ఒక్కరి మీద ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆకాంక్షించారు, అనంతరం విద్యార్థులు అమ్మవారి తొమ్మిది రూపాల వేషధారణ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ మనకు ఎంతో ప్రాముఖ్యత ఉన్న పండుగ అని అందరూ భక్తి శ్రద్ధలతో చేసుకోవాలని అప్పుడే ఆ అమ్మవారి కటాక్షం మనకు లభిస్తుంది అని వివరించారు , ఈ కార్యక్రమంలో ఇ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ అంజనా దేవి , ఇ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## చిరుధాన్యాల విలువ జోడింపు, మార్కెటింగ్ మరియు బ్రాండింగ్" శిక్షణ తరగతులు.





పులివెందుల**కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** మీదపులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "చిరుధాన్యాల విలువ జోడింపు, మార్కెటింగ్ మరియు బ్రాండింగ్" అనే అంశం మీద రెండు రోజులు అనగా 19 మరియు 20 సెప్టెంబర్ తేదీలలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ పాల్గొన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ చాలా దూరం నుంచి వచ్చిన అల్లూరి సీతారామరాజు మరియు విజయనగరం రైతులకు అభినందనలు తెలియచేసి, రైతులతో మాట్లాడారు. చిరుధాన్యాలు, పండ్లు పండిస్తున్న రైతులు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు హాజరుకావటం వలన పండ్లు మరియు చిరుధాన్యాలు ప్రాసెసింగ్ పద్ధతులు తెలుసుకోవడం ఎంతో ఉపయోగకరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందటానికి అల్లూరి సీతారామరాజు మరియు విజయనగరం జిల్లాల ఎఫ్.పి.ఓ లకు చెందిన 29 మంది రైతులు విచ్చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల, పులివెందుల మరియు ఐ.ఐ.పి.యం, బెంగళూరు, ఫ్రెండ్స్ ఆఫ్ ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్ సొసైటీ సంయుక్తంగా పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాలలో భాగంగా కళాశాలలో ఉన్న పండ్లు నుంచి జ్యూస్ బాటిలింగ్ ఆటోమేటిక్ యంత్రాలు, చిరుధాన్యాల శుభ్రపరిచే యంత్రాలు, చిరుధాన్యాల నుండి రవ్వ, పిండి చేసే యంత్రాలును ఉపయోగించి శిక్షణా కార్యక్రమానికి వచ్చిన రైతులు ప్రత్యక్షంగా ఆహార పదార్థాలు తయారు చేసే ప్రక్రియలో పాల్గొన్నారు. అలాగే రకరకాల పండ్లతో కస్టర్డ్ డ్రింక్, జల్ జీరా డ్రింక్, జామ్, జెల్లీ, రకరకాల చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయు విధాన ప్రక్రియలో కూడా స్వయంగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఇంజనీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్ కళాశాలలో ఉన్న లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ లో ఉన్న యంత్రాల పనితీరును వివరిస్తూ సాంకేతిక సమాచారాన్ని రైతులకు అందించారు. ఐ.ఐ.పి.యం. బెంగళూరుకు చెందిన డాక్టర్ నబి రసూల్ చిరుధాన్యాల మార్కెటింగ్ మరియు వాటి బ్రాండింగ్ అనే అంశం మీద రైతులకు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ అధికారి ఇంజనీర్ నజ్మా, ఐ.ఐ.పి.యం. బెంగళూరుకు చెందిన డాక్టర్ నబి రసూల్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ భాషా, పీడి డాక్టర్ రాజశేఖర్, అల్లూరి సీతారామరాజు మరియు విజయనగరం జిల్లాల ఫ్రెండ్స్ ఆఫ్ ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్ సొసైటీ సభ్యులు, ఎఫ్.పి.ఓ లకు చెందిన 29 మంది రైతులు, కళాశాల రెండవ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### అగ్రికల్చర్ ఎడి ప్రభాకర్ రెడ్డి




వేంపల్లె **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం పంటలను పరిశీలిస్తున్నామని పులివెందుల వ్యవసాయ శాఖ ఎడి ప్రభాకర్ రెడ్డి చెప్పారు. శనివారం మండలంలోని కుమ్మరాంపల్లె గ్రామ పరిధిలో వర్షం ధాటికి నెల కూరిన వరి పంటను, టమోటా, బెండ పంటలను మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డితో కలిసి పులివెందుల ఎడి ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. అలాగే రైతులను నష్టంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అధిక వర్షానికి దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి నివేదికలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. అధిక వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా సాగు చేసిన వరి పంట వంద ఎకరాల్లో దెబ్బతిన్నట్లు అంచనా వేస్తున్నట్లు చెప్పారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పంటను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. దెబ్బతిన్న వరి, బెండ, వంకాయ, టమోటా పంటల వివరాలను రైతుల నుండి సేకరించి ప్రభుత్వానికి, జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపించి రైతులకు పరిహారంలో తగిన న్యాయం చేస్తామని చెప్పారు. రైతులు పండించిన పంటలకు ఇప్పటికే పంట నమోదు ప్రక్రియకు అనుసంధానం చేసినట్లు వ్యవసాయ శాఖ ఎఓ శివశంకర్ రెడ్డి చెప్పారు. అధిక వర్షంతో పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు న్యాయం చేసేందుకు వ్యవసాయ శాఖ సిబ్బంది తో ఆయా గ్రామాలకు వెళ్లి రైతుల వివరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ఎఎఓ సురేఖతో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వేంపల్లెలో ఉచిత వైద్య శిబిరం




వేంపల్లె **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో నేడు ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు అ సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి చెప్పారు. మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ఆవరణంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కడప పట్టణానికి చెందిన శ్రీ బిందు హాస్పిటల్, తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉచిత వైద్య శిబిరంలో కీళ్ళు, ఎముకలు, నరముల సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేయడం జరుగుతుందని మానవతా ఛైర్మన్ చక్రపాణిరెడ్డి చెప్పారు. అలాగే కంటి పరీక్షలు కూడ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి ఈ అవకాశాన్ని వేంపల్లె మండల ప్రజలతో పాటు ఆయా మండలాల్లోని ప్రజలు కూడ ఉచిత వైద్య శిబిరానికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జీతాలు ఇవ్వాలంటూ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా




వేంపల్లె **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** వేంపల్లె గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వాలంటూ శనివారం కార్మికులు పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేసిన పారిశుద్ధ్య కార్మికులు అందరూ చెవ్విలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు అందరికి 5 నెలలుగా జీతాలను అధికారులు చెల్లించక పోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడినట్లు కార్మికులు వాపోయారు. పని చేయించుకోవడం తప్పా కార్మికులకు జీతాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు అరోపించారు. జీతాలు రాక పోవడం వలన దసరా పండుగ నాడు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని అవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు గత పది రోజులుగా వేతనాలు అవిగో ఇవిగో వేస్తామంటూ అధికారులు కాలయాపన చేయడం సరికాదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రచార ఆర్భాటలపై ఉన్న శ్రద్ధ కార్మికుల వేతనాలు చెల్లించడంలో అధికారులకు ఎందుకు లేదని ప్రశ్నించారు. జీతాలు చెల్లించక పోవడంతో పాటు గత 15 నెలల పిఎఫ్ డబ్బులు కూడ ఇవ్వలేదని చెప్పారు. ఈ ధర్నా కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## చైతన్య పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు




వేంపల్లె **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** వేంపల్లె చైతన్య పాఠశాల ఆవరణంలో ముందస్తు దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో చేపట్టిన ముందస్తు దసరా వేడుకలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో సందడిగా నెలకొంది. పాఠశాల ఆవరణం అంతా పూలతో, మామిడి తోరణలతో, రంగురంగుల రంగోలీలతో అలంకరించారు. దసరా ముందస్తు వేడుకలు ప్రత్యేక పూజలతో పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక, భక్తి గీతాలు, నాటికలతో కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి ప్రదర్శనలోనూ దసరా పండుగలోని ధర్మం చెడుపై గెలుస్తుందనే స్ఫూర్తిదాయక సందేశాన్ని విద్యార్థులు ప్రతిబింబించారు. అనంతరం కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ దసరా పండుగలో దాగి ఉన్న ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలను విద్యార్థులు పాటించాలని సూచించారు. విద్యార్థులు చదువులోనే కాకుండా, మంచి నడవడికతో ఎదిగి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో ఆనందం నింపడం కోసమే ముందస్తు దసరా వేడుకలను పాఠశాలలో నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు.

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్ వారికేనా

**ప్రజా సంఘాల జేఏసీ జిల్లా ఛైర్మన్ మాదాసి సురేష్,**

**బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం!**

**అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి!**

**గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్!**

**సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి!**



ఆత్మకూర్/**కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** ప్రభుత్వ పథకాలన్నీ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకే అమలు చేస్తూ నిరుపేదలైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా ఛైర్మన్ మాదాసి సురేష్,భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఆరోపించారు. శనివారం మండలంలోని నాగయ్యపల్లికి చెందిన ఇందిరమ్మ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం మరియు ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకే సంక్షేమ పథకాలు కట్టబెడుతూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.విషయం



తెలుసుకున్న ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులను శాంతింప చేశారు.ఈ సందర్భంగా మాదాసి సురేష్,ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా,గ్రామసభల ద్వారా మాత్రమే జరగాలని,అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని అర్హులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్,గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, బిజెపి గ్రామ అధ్యక్షుడు పోగుల యాదగిరి,మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, నాయకులు గడ్డం స్వామి,మోరే ఐలయ్యలతో పాటు దరఖాస్తుదారులు మాదాసి బిక్షపతి,గిన్నారపు మైబు,మాదాసి కట్టమల్లు,మాదాసి సారయ్య,గిన్నారపు శ్రీలత,మాదాసి సుమలత, మాదాసి సునీత, మాదాసి ప్రేమ,మాదాసి సుకన్య, మాదాసి స్వప్న, మాదాసి సరిత,మాదాసి అనూష తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంపు కోరుతూ వినతిపత్రాలు




ఆత్మకూరు **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని నీరుకుల్లా, పెంచికలపేట, కామారం, పెద్దాపూర్, అక్కంపేట, చల్లపల్లి గ్రామాలలో వికలాంగులకు నెలకు ?6,000, చేయూత పెన్షన్ దారులకు ?4,000 పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాలు సమర్పించారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు విహెచ్పిఎస్, సిపిహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ, విహెచ్పిఎస్ మండల కన్వీనర్ హర్షం చిరంజీవి, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ, ఉపాధ్యక్షులు హర్షం సుధాకర్ మాదిగ, హెచ్పిఎస్ పెద్దాపురం కమిటీ అధ్యక్షుడు సిద్ధూజ్ రాజమౌళి, అక్కంపేట కమిటీ అధ్యక్షులు సిలువేరు రాజయ్య, పెద్దాపూర్ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు ఎల్కటి అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ పులివెందుల మనందరి బాధ్యత మునిసిపల్ కమీషనర్ రాముడు




పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** పులివెందుల మునిసిపల్ కమీషనర్ రాముడు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పులివెందుల పట్టణం లో ఆకు పచ్చ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా డ్వామా కార్యాలయం ప్రాంగణం లో దాదాపు 600 మొక్కలు నాటే కార్యక్రమం మునిసిపల్ కమీషనర్ రాముడు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ హాఫిజ్, రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాషా, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు మొక్కలు నాటి, నీరు పోసి ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ పులివెందుల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మునిసిపల్ పరిధిలోని రింగ్ రోడ్లు శుభ్రం చేశారు. అలాగే రోడ్ లకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారాలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ పులివెందుల కోసం పరిసరాలను శుభ్రం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉంటూ స్వచ్ఛ పులివెందుల కోసం పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ హాఫిజ్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ పరిసరాల పరుశుభ్రత తోనే ప్రతి కుటుంబం ఆరోగ్యం గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ మెంబెర్ చంద్రమౌళి,కౌన్సిలర్ లు ఖాదర్, రాజశేఖర్ రెడ్డి డ్వామా సిబ్బంది, మునిసిపల్ డి ఈ లు, శానిటరీ ఇన్ స్పెక్టర్ లు సిబ్బంది, సీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళ శివ శివాని హైస్కూల్లో బతుకమ్మ వేడుకలు



ఆత్మకూర్ /**కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** నీరుకుల్లా శివ శివాని హైస్కూల్లో బతుకమ్మ వేడుకలను ఆహ్లాదకరంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ గీతాల నడుమ ఘనంగా ఉత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పూల వాసనలతో, విద్యార్థుల కిలకిలారావాలతో కళకళలాడింది.ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక గౌరవానికి ప్రతీక అని, ఈ తరహా వేడుకలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లోవిద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా పాల్గొన్నారు. పాఠశాల వాతావరణం బతుకమ్మ పూల సోయగాలతో, సాంస్కృతిక వర్ణాలతో నిండిపోయింది.

# సిటీమాల్ కు కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలు
# గడుస్తున్నఒక్క ఇటుక కు నిధులు ఇవ్వలేదు

వైసీపీ నాయకులు:: అంబకపల్లి నారాయణ స్వామి, కో ఆప్షన్ చంద్రమౌళి



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** జగన్ మోహన్ రెడ్డి రాజీనామా గురించి కాకుండా,పులివెందుల నడిబొడ్డున శ్రీ వేంకటేశ్వర స్వామి సాక్షిగా టీడీపీ అధికారం లోకి వస్తే పాడా ను కొనసాగిస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పిన చంద్రబాబు ను రాజీనామా చేయమని పులివెందుల టీడీపీ నాయకులు ఒత్తిడి చేస్తే బాగుంటుంది పులివెందుల ప్రాంతం తిరిగి అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి గారు వస్తే తప్ప ఈ చంద్రబాబు ప్రభుత్వం పులివెందులఅభివృద్ధికి ఒక్క పైసా కూడా ఇవ్వదు అని , టీడీపీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పకుండా నిధులు తెచ్చే మార్గం ఆలోచిస్తే బాగుంటుంది అని డిమాండ్ చేశారు సిటీమాల్ నిర్మిస్తున్న కేసిపి ఇన్ఫ్రా కంపెనీ కి 10 కోట్ల బిల్లు బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ టీడీపీ నాయకులు లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతూఉన్నారని విమర్శించారు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత మంత్రి నారాయణ గారు పులివెందుల మోడల్ టౌన్ అధికారులను రెండు మార్లు పిలిపించుకుని నిధులు ఇవ్వకుండా , చంద్రబాబు పులివెందులకు నిధులు ఇవ్వద్దు అన్నారు అంటూ పులివెందుల ను అవమానించి ఖాళీ చేతులతో వెనక్కు పంపిన ఘనత మీ టీడీపీ నాయకులది పులివెందుల ఈ స్థాయిలో అభివృద్ధి చెందడానికి వైఎస్ కుటుంబానికి చెందిన ఇద్దరు ముఖ్యమంత్రులే కారణం అని, పులివెందుల ప్రాంత ప్రజలకు వైయస్ కుటుంబానికి మధ్య ఉన్న అనుబంధమే ఈ ప్రాంత అభివృద్ధికి ప్రధాన కారణమని , పులివెందుల అంటే వైఎస్ కుటుంబం, వైయస్ కుటుంబం అంటే పులివెందుల అనే రీతిలో ప్రజలు విస్వనీయత తో ఉన్నారని తెలియచేసారు కార్యక్రమం లో నియోజకవర్గ బీసీ విభాగం కన్వీనర్ కార్తీక్, సోషియల్ మీడియా కన్వీనర్ జహీర్ పాల్గొన్నారు

## ఆదిత్య యూనివర్శిటీలో
## స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ - 2025



గండేపల్లి,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆదిత్య యూనివర్శిటీ ప్రాంగణం లో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ 2025 ఘనంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు తమ ఆవిష్కరణలను ప్రదర్శించే అద్భుతమైన వేదికగా నిలిచింది. ఈ హ్యాకథాన్‌లో సుమారు 200 బృందాల విద్యార్థులు పాల్గొని, తమ సృజనాత్మక మరియు వినూత్న ఆలోచనలు ప్యానెల్ ముందు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం యొక్క వివిధ శాఖల నుండి వచ్చిన సమస్యలను పరిశీలించి విద్యార్థులు వివిధ టెక్నాలజీని ఉపయోగించి సమస్యలకు పరిష్కారాలను కనుగొన్నారు. ఆదిత్య యూనివర్సిటీ నుండి 100 పరిష్కారాలను మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌కు సిఫార్సు చేయడం విశేషం అని డా. ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రో వైస్ ఛాన్సలర్ డా. రమేష్ అధిరెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి వినూత్నహ్యాకథాన్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల లోని సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయి అని, అంతేకాక, ప్రభుత్వ శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు గొప్ప వేదికలుగా మారతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం సీఐఐ జోన్ చైర్మన్ డి . వి. ఎస్. నారాయణ రాజు, ముఖ్య అతిథిగా హాజరై, హ్యాకథాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా. సంజీవరావు, కో-ఆర్డినేటర్ చక్రవర్తి, రమణ మూర్తి, డా. సాయి కృష్ణ, మరియు చరణ్ సంజీవ్ పాల్గొన్నారు. ఈ హ్యాకథాన్ ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించడంలో గొప్ప విజయం సాధించారు. ఆదిత్య యూనివర్శిటీ భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థుల అవకాశాలు విస్తరించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.

## ఎమ్మెల్యే నెహ్రూ ఆధ్వర్యంలో
## పారిశుధ్యకార్మికుల ఘన సత్కారం మెడికల్ కిట్లు పంపిణీ



జగ్గంపేట**కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమని వారు లేనిదే ప్రజారోగ్యం లేదని, కొవిడ్ సమయంలో ప్రాణాలను కూడా లెక్కచేయక విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రాజమండ్రి రోడ్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో జగ్గంపేట మండలం లో 102 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఘన సన్మానం, మెడికల్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నెహ్రూ శానిటేషన్ కిట్లు తోపాటుజ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా స్టీల్ వాటర్ బాటిల్ అందజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. జగ్గంపేట మండలం ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూమాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశుధ్య కార్మికులకు మనోధర్యం కల్పించేలా వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించి వారిని ఘనంగా సత్కరించి వారికి శానిటేషన్ కిట్లు పంపిణీ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా ప్రతి పంచాయతీలను పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంచి అందించాలని సెక్రెటరీ ఆదేశించారు. దీనికి కావాల్సిన పర్మిషన్లు నేను తీసుకొస్తాను. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, అడపా భరత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రణీత్, అడబాల వెంకటేశ్వరరావు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాండ్రంగి రాంబాబు, లక్కిరెడ్డి సూర్యావతి, బస్వా చినబాబు, రేఖ బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లెబ్బ, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, సర్వసిద్ధి లక్ష్మణరావు, కంటే రామారావు, సుంకర సీతారామయ్య, బిక్కిన బాబి, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం నియోజకవర్గ
# అభివృద్ధికి తోడ్పాటునందించండి

కలెక్టర్ ఓ.ఆనంద్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి

నూతన కలెక్టర్ తో ఎమ్మెల్యే మర్యాదపూర్వక భేటి

పలు అంశాలపై చర్చించుకున్న కలెక్టర్, ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని నూతన కలెక్టర్ ఓ.ఆనంద్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. నాలుగు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ గా వచ్చిన ఓ.ఆనంద్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ కు వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. జిల్లాకు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. అనంతరం నగరంతో పాటు నాలుగు పంచాయతీల పరిధిలోని అంశాల గురించి చర్చించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడ సామాజిక, ఆర్థిక, వ్యాపార ఇతర అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కలెక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంకల ప్రొటెక్షన్ వాల్స్, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు వంటి వాటిని కలెక్టర్ కు వివరించారు. అలాగే ప్రస్తుతం డంపింగ్ యార్డ్ లో చెత్తను తొలగించే ప్రక్రియ గురించి కూడా మాట్లాడారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు మీ సహకారం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అందరం కలిసి జిల్లా కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు.

# బెంగళూరులో సెంట్రల్ సిల్క్ బోర్డు

76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ జి.అంబికా లక్ష్మీనారాయణ











అనంతపురం,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** సెంట్రల్ సిల్క్ బోర్డు 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు బెంగళూరు నగరంలోని డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. దేశం నలుమూలల నుండి సిల్క్ రైతులు, నేతన్నలు, సిల్క్ రీలర్లు, శాస్త్రజ్ఞులు, అధికారులు, నూతనంగా సెలెక్ట్ అయిన 120 మంది సైంటిస్ట్ లు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ జి.అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని సెరికల్చర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి ‾ ప్రదానం చేశారు. - ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పట్టు పరిశ్రమ అభివృద్ధిలో 75 ఏళ్ల సేవలను కొనియాడారు. భారత పట్టు ఎగుమతులు 3 లక్షల నుంచి 2,365 కోట్లకు పెరగడం గర్వకారణమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమం కోసం కింద సెరికల్చర్‌ను చేర్చాలని, కిలో పట్టుగుల్లకు ఇచ్చిన 50 రూపాయల ప్రోత్సాహకాన్ని మళ్ళీ ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అలాగే సిల్క్ సమగ్ర 2 పథకం కింద షెడ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని 12 లక్షల రూపాయలకు పెంచి 50%-25%-25% భాగస్వామ్యంతో రైతులకు మరింత మద్దతు ఇవ్వాలని సూచించారు. పట్టుపురుగు త్యాగం మనకు ఉపాధి మాత్రమే కాదు, జీవన విలువలకూ ప్రతీక అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ సభ్యులు డా.కె.సుధాకర్, టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (సిల్క్) పద్మిని సింగ్లా, సెంట్రల్ సిల్క్ బోర్డు మెంబర్ సెక్రటరీ శివకుమార్ ఉన్నతాధికారులు, దేశం నలుమూలల నుండి వచ్చిన శాస్త్రవేత్తలు, రైతులు, నేతన్నలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# బోర్ వెల్స్ అసోషియేషన్ కు ప్రత్యేకంగా భవన్ ఏర్పాటు చేస్తాం

శ్రీవెంకటేశ్వర బోర్ వెల్స్ అసోషియేషన్ ని

అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

చనిపోయిన కార్మికుని కుటుంబానికి

3లక్షల ఆర్థిక సాయం

ఎక్కడ ఏ కష్టం వచ్చినా వీరు

ముందుంటున్నారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అసోషియేషన్

భవన్ నిర్మిస్తామన్న ఎమ్మెల్యే





అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ అసోషియేషన్ కు ప్రత్యేకంగా భవన్ నిర్మిస్తామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరంలోని శాంతి నగర్ బోర్డ్ లో వడ్డే యూనియన్, శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల మరణించిన కార్మికుడు మహేష్ కుటుంబానికి అధ్యక్షుడు మారెప్ప, ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ, సెక్రటరీ కదిరప్ప, జాయింట్ సెక్రటరీ బెల్లపు కొండ వెంకటేశులు, ట్రెజరర్లు కుమార్, బాల అంకన్న ఆధ్వర్యంలో 3లక్షల రూపాయలు ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బోర్ వెల్స్ అసోసియేషన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ అసోసియేషన్ 19ఏళ్ల క్రితం ఏర్పడిందని.. అప్పటి నుంచి తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా పని చేస్తోందన్నారు. కరోనా సమయంలో పేదలకు కూరగాయలు, నిత్యవసరాలు అందజేశారన్నారు. నడిమివంక పొంగి వరదలు వచ్చిన సమయంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఎవరికి కష్టం ఉన్నా వీరు సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పుడు కార్మికుల పక్షాన నిలబడటం హర్షించదగ్గ విషయమన్నారు. వడ్డెర్ల కులవృత్తుల సమస్యల పరిష్కార విషయంపై అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. ఈ అసోసియేషన్ కు స్థలంతో పాటు ఒక భవనం నిర్మించాలని కోరారని.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారులతో మాట్లాడి త్వరలోనే దీనిని నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి అంగన్వాడి పార్లమెంట్ అధ్యక్షురాలు దలవాయి రమాదేవి, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బోర్ వెల్ అసోసియేషన్ సభ్యులు కిషోర్, చిన్న వెంకటరాముడు, శ్రీనివాసులు, వెంకటేష్, పోలన్న, రమేష్, రాము వడ్డెర్ల కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 47వ డివిజన్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

నెలాఖరులోపు స్మార్ట్ రేషన్ కార్డులు

పంపిణీ పూర్తవుతుందన్న ఎమ్మెల్యే

జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి

వర్గాలకు మేలు..









అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** అనంతపురం నగరంలోని 47వ డివిజన్ పరిధిలోని రంగస్వామి నగర్ లో శనివారం రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ తో కలిసి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. స్థానికంగా ఎంతమేర రేషన్ కార్డులు పంపిణీ చేశారన్న విషయాన్ని ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో 71,867 రేషన్ కార్డులు ఉండగా.. ఇప్పటికే 45 శాతం వరకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ పూర్తైందని.. మిగిలిన వారికి నెలాఖరులోపు పూర్తి చేస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విజన్ తో మొత్తం డిజిటలైజేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా అంతా డిజిటలైజేషన్ ఉంటుందన్నారు. దీపావళి కానుకగా ప్రధానమంత్రి మోడీ జీఎస్టీ తగ్గించారన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని రెండింటికి తగ్గించారన్నారు. ప్రస్తుతం 5, 18 శాతం మాత్రమే జీఎస్టీ స్లాబ్ లు ఉంటాయన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలు వాడే వస్తువుల మీద జిఎస్టి పూర్తిస్థాయిలో తగ్గించారన్నారు. మరికొన్నింటి మీద 18 నుంచి 5 శాతానికి తగ్గించినట్లు చెప్పారు. దీనివలన ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని.. ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ఎక్కడా ప్రైవేటైజేషన్ చేయలేదని స్పష్టం చేశారు. పిపిపి మోడల్లో మెడికల్ కళాశాల నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇది మొత్తం ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు. రానున్న 15 నెలల్లో ఏపీని ప్రపంచంలోనే నెంబర్-1 నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ తహసిల్దార్ హరికుమార్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

గార్లదిన్నె మండల పరిధిలో క్షేత్రస్థాయిలో

జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన.... పలు

కార్యక్రమాలలో పాల్గొన్న కలెక్టర్.










అనంతపురం,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, అలాగే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షణ చేసి పచ్చదనాన్ని పెంచి "గ్రీన్ ఆంధ్రప్రదేశ్ " తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శనివారం ఉదయం గార్లదిన్నె మండల కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన మానవహారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రతిజ్ఞ ద్వారా చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మూడవ శనివారం ప్రతి గ్రామం, మున్సిపాలిటీ ప్రతి వార్డు లో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షణ చేసి పచ్చదనాన్ని పెంచి "గ్రీన్ ఆంధ్రప్రదేశ్ "తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదివరకే జిల్లాలోని అన్ని మండలాలకు సుమారు రెండు లక్షల 43 వేల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని అందువల్ల సామాజిక బాధ్యతగా మొక్కలను విరివిగా పెంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఈ నెల థీమ్ లో భాగంగా గ్రీన్ ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలతో పాటు తాను భాగస్వాములు కావడం తనకెంతో ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి బాధ్యతగా వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల పర్యావన వాతావరణం బాగుంటుందన్నారు. అనంతరం మొక్కల పంపిణీ, గ్రామపంచాయతీలో చేసే పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్స్ లను పంపిణీ చేశారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు. అంతకుముందు గార్లదిన్నె పంచాయతీ పరిధి లోని జంబులదిన్నె గ్రామానికి చెందిన రైతు శ్రీ అనంతగిరిరెడ్డి పండ్లతోటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు సాగు చేసిన మామిడి తోటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే సాగు వివరాలను ఆరా తీశారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా జమ్మలదిన్నె కొట్టాల గ్రామానికి చెందిన గోసుల ఆదినారాయణ నిర్మించుకున్న గోకులం షెడ్డును అందులో రైతు పెంచుకుంటున్న ఎనుములు పొట్టేళ్ల ఫారాన్ని పరిశీలించారు.ఫారంపాండు ను ఏమేరకు రైతులు భూగర్భ జలాలు ఏ విధంగా వినియోగించుకుంటున్నారన్న అంశాలను వారి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్షపాత నీరు నిల్వ ఉంచడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని గ్రామస్తులకు కలెక్టర్ సూచించారు. అనంతరం పశువుల షెడ్ నిర్మాణంపై సమీక్ష చేసి పశువుల సంరక్షణకు పశు గూడెం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శాశ్వత మేత పొదల పెంపకం పశు వులకు సంవత్సరకాలం పశువులకు మేత అందుబాటు తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం కంపోస్ట్ పిట్ భూమి పూజ చేసి సేంద్రియ ఎరువుల తయారీ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి, జడ్పీ సీఈవో శివశంకర్, డ్వామా పి.డి .సలీం బాషా, గుంతకల్లు ఆర్ డి ఓ కేశవ నాయుడు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్

# 1100 సేవలను వినియోగించుకోండి

**ఈనెల 22వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 22వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ : - ఈనెల 22వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫ్యాషన్ డిజైన్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ తదితర సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సుల ఉచిత అవగాహన సదస్సు ఫ్రీ డెమో పోస్టర్లు హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొ॥ చంద్రదేవ్, జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి చేతుల మీదుగా విడుదల

హిందీ ప్రచారసభ హైదరాబాద్, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నంబర్లకు కాల్ చేయగలరు.




హైదరాబాద్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 5వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఫ్యాషన్ డిజైన్ , బ్యూటీషియన్, మగ్గం వర్క్ తదితర సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సుల ఉచిత అవగాహన ఫ్రీ డెమో హైదరాబాద్ నాంపల్లిలోని హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించబడుచున్నది. దీనికి సంబంధించిన పోస్టర్లను హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొ? చంద్రదేవ్ కన్దే, జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి మాట్లాడుచూ ఫ్యాషన్ డిజైన్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ తదితర సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సుల శిక్షణ మీద ఆసక్తి గల అభ్యర్థులు అవగాహన సదస్సు ఫ్రీ డెమోను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అవగాహన సదస్సులో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సుల వివరములు, వాటి శిక్షణ వివరముల గురించి ప్రముఖ ట్రైనర్లచే అవగాహన కల్పించబడునని తెలిపారు. పోస్టర్ల విడుదల కార్యక్రమములో హిందీ ప్రచారసభ హైదరాబాద్ పరీక్షా సంచాలకులు ప్రొ? సురేష్ పురీ, విశేష అధికారి శృతికాంత్ భారతి, తెలంగాణ హిందీ ప్రచారసభ సెక్రటరీ ఏ.కే.రాజు, నామోవ్ వాగ్మాడే, శివలింగం, మాయపాండే, వినోద్ కుమార్ రెడ్డి, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనర్స్ ప్రేమ, హారిక సామాజిక కార్యకర్త మృదుల జైస్వాల్, డా॥ పూజా జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరములకు సెల్: 9381755509, 9676705763

## ప్రైవేటు ఆసుపత్రుల నుండి డెంగ్యూ శాంపిల్స్ మైక్రో బయాలజీ ల్యాబ్ కు వచ్చేల చేయాలి

మలేరియా సబ్ యూనిట్ అధికారుల సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఈ.బి.దేవి.



అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** అనంతపురం జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారుల అత్యవసర సమావేశం శనివారము జరిగినది. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి తో పాటు జిల్లా మలేరియా అధికారి ఓబులు పాల్గొని పలు ఆదేశాలు ఇచ్చారు ముఖ్యంగ జిల్లా సబ్ యూనిట్ అధికారులందరూ ఆశ, ఏఎన్ఎం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు మరియు వైద్యాధికారులతో సమన్వయం చేసుకుంటూ డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జ్వరాలను అరికట్టడానికి గ్రామ సచివాలయ మరియు వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో తరచు డెంగీ కేసులు నమోదవుతుండడంతో ఇప్పటినుండి అయినా జాగ్రత్త వహించి క్షేత్రస్థాయిలో పర్యటించి ఆంటీ లార్వా మరియు దోమల నియంత్రణకు స్ప్రేయింగ్ మరియు ఫాగింగ్ చర్యలు చేపట్టాలని అదేవిధంగా జ్వరం బాధితులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపి సత్వరమే అవసరమైన చికిత్స తీసుకునేటట్లు చూడాలని ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఈ బి దేవి ముఖ్య అతిథిగా హాజరై ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు తమ ఆసుపత్రులలో జ్వరంతో చేరిన రోగుల నుండి సీరం శాంపిల్స్ సేకరించి డెంగు నిర్ధారణ కొరకు ఎలిసా పరీక్ష చేయుటకు అనంతపురం వైద్య కళాశాలలోని మైక్రో బయాలజీ లేబరేటరీ కి తప్పక పంపించాలని చెపుతూ నగరంలోని అన్ని ల్యాబ్ ల టెక్నీషియన్లతో ఒక గ్రూపును తయారు చేసి సబ్ యూనిట్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు అదేవిధంగా గుత్తి గుంతకల్ మరియు తాడిపత్రి ఆసుపత్రులలో మ్యాక్ ఎలిసా పరీక్షలు జరిగేటట్లు చూడాలని జిల్లా మలేరియా అధికారి మరియు సబ్ యూనిట్ అధికారులకు ఆదేశించారు జ్వర శాంపుల్స్ పంపని ప్రైవేటు ఆసుపత్రులపై, ల్యాబ్ ల పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, అనంతపురం,గుత్తి, తాడిపత్రి, కళ్యాణదుర్గం,రాయదుర్గం సబ్ యూనిట్ అధికారులు, సూపర్వైజర్లు రమేష్ శ్రీధర్ మూర్తి,మధు పాల్గొన్నారు.

## "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలి"చెట్లు పెంచాలి.

డి యం హెచ్ ఓ డాక్టర్ .ఈ .బి .దేవి



అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణం నందు స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఈ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం ప్రాంతాన్ని శుభ్రపరచడం తో పాటు మొక్కలు నాటడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ఆసుపత్రి ఆవరణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని సూచించారు ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో మరియు వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు, అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, డాక్టర్ యుగంధర్ , డాక్టర్ విష్ణుమూర్తి మలేరియా అధికారి ఓబులు ,డా నరేంద్రరెడ్డి , ఎస్ ఓ మహ్మద్ రఫీ ,హెచ్ ఈ ఈ ఓ నాగరాజు ,డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,బలరాంరెడ్డి,ఎన్ హెచ్ ఎం కిషోర్ ,సురేష్ ,ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తున్నాం

**స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**కార్యక్రమంలో పాల్గొన్న**

**భవానీ రవికుమార్, వెంకటశివుడు యాదవ్**

**500మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**నగర పరిశుభ్రతలో ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి**

అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మూడవ శనివారం సందర్భంగా నగరంలోని సూర్య నగర్ రోడ్ లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత డివైడర్ల




మధ్యలో మొక్కలు నాటారు. మొత్తం ఇవాళ ఒక్కరోజు 500 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని అధికారులు ప్రజలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని.. ఇందులో భాగంగా ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం సాగుతోందన్నారు. నగర పరిశుభ్రతలో ప్రజలు




సహకరిస్తేనే సాధ్యమవుతుందన్నారు. చెత్త రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వేయవద్దని తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఏడాది కాలంలోనే నగరంలో 95శాతం ప్లాస్టిక్ ని నిరోధించామని.. ఆరు నెలలుగా మున్సిపల్, విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని.. ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి సీనియర్ నాయకుడు సింగవరం రవి, మాజీ కార్పొరేటర్ రాజారావు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు తమ్మినేని శ్రీవర్ధన్, గోపాల్ గౌడ్, రూపనగుడి రవి రాయల్, దాడి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా ముక్తి హెూమం ముక్తిదీప కార్యక్రమం

**తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్టాత్మకంగా సాయి ట్రస్ట్ వారుగా మొట్టమొదటిసారిగా మహాలయ పక్షాలను పురస్కరించుకొని మాస శివరాత్రి నాడు మోక్షణారాణానికి ముక్తి హెూమం ముక్తిదీప కార్యక్రమాన్ని నిర్వహించారు.**

అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** ఉదయం ఏడు గంటలకు గోపూజ తో ప్రారంభమై అనంతరం గణపతి పూజ మహాశివునికి మహాన్యాస పూర్వక రుద్ర అభిషేకం





మోక్షణారాయునికి ముక్తి హెూమం ముక్తిదీప కార్యక్రమాన్ని నిర్వహించారు అంతేకాకుండా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతిమ సంస్కారాలు నిర్వహించిన 1791 మంది ఆత్మబంధువులకు కూడా



హెూమం నిర్వహించారు మొత్తం నాలుగు హెూమం గుండాలను ఏర్పాటు చేసి శా నిర్వహించారు. అనంతపురం జిల్లా నుండి కాకుండా






కర్నూల్ నంద్యాల సత్యసాయి జిల్లా బెంగళూరు ప్రాంతాల నుండి



అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేవరకొండ బాలాజీ శర్మ గరుడాద్రి సురేష్ కుమార్ స్వామిప్రత్యక్ష పర్యవేక్షణలో



జరిగినది. ఆపరేషన్ సింధూర్లో వీర మరణం పొందిన సైనికుల కొరకు జిల్లాల్లో విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసుల కొరకు ప్రత్యేక హెూమం నిర్వహించి ముక్తిదీపాన్ని. ప్రజ్వలన చేశామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి లిశ్రీమతి వై రుక్మిణి డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన్నారు కేవీఎస్ ప్రకాష్ పూజ కొరకు పదివేల రూపాయలు కుళ్లాయప్ప జేఎన్టీయూ విశ్రాంత రిజిస్టర్ 12 వేల రూపాయలు నారాయణ సేవ కొరకు ఆర్థిక సహాయం అందించారు వచ్చిన వారందరికీ దాదాపు 30 రకాల పదార్థాలతో నారాయణ సేవను నిర్వహించామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు సాయికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పైన అవగాహన ర్యాలీ




అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదినం పురస్కరించుకొని సేవా పక్షోత్సవాలలో భాగంగా నేడు భారతీయ జనతా యువ మోర్చా అనంతపురం శాఖ ఆధ్వర్యంలో నగరం లో గంజాయి,డ్రగ్స్,మద్యపానం వంటి చెడు వ్యసనాలు భారిన పడకుండా యువతకు అవగాహన కల్పించేందుకు "నమో యువ రన్" కార్యక్రమాన్ని విద్యార్థిని, విద్యార్థులు, యువతతో భారీ ఎత్తున ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, బి జె వై ఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర వివిధ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో నేటి యువతరం గంజాయి కు డ్రగ్స్ కు తెలిసి తెలియని వయసులో అలవాటు చేసుకుని తమ జీవితాన్నే నాశనం చేసుకుంటున్నారని, ఇలాంటి చెడు బానిసలకు అలవాటు పడకుండా నేటి యువత చిన్న వయసులోనే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం వైపు నిత్యం పయనించాలని,ఆనందాల కోసం చెడు అలవాట్లకు బానిస కావద్దని,ప్రపంచంలోనే



అత్యధికంగా యువత ఉన్న దేశం భారతదేశం అని మరి నేటి యువత కొత్త శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని, అతి చిన్న వయసులోనే ఈరోజు ఒలంపిక్స్ లో దేశానికి మెడల్స్ తీసుకొస్తున్నటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని, ఎవరైనా మీకు తెలిసినటువంటి వారు గంజాయికి మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారు మీ దృష్టికి వస్తే వెంటనే స్థానిక అధికారులకు తెలియజేసే బాధ్యత నేటి యువతరం తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, జోనల్ ఇంచార్జ్ సూర్యప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి,ఆంజనేయులు సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, లలిత్ కుమార్ వెంకటేశ్వర్ రెడ్డి, దేవి రెడ్డి లక్ష్మీదేవి, యువ మోర్చా నాయకులు రాజశేఖర్ గౌడ్, తేజేశ్వర్ రెడ్డి, దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు పాము శెట్టి నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, మారుతి గోవింద్ ప్రసాద్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ , రాజేష్, చంద్ర, కొండారెడ్డి, పవన్, ఓబిరెడ్డి, ప్రదీప్, మనోహర్, శ్రీనాథ్, చంద్రకళ, ప్రత్యూష నాగేంద్ర, చక్రధర్ రంజిత్ నాయక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రొత్తగా స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** జిల్లా నందు గతములో రేషను కార్డుదారులకు పంపిణీ చేయబడిన రేషను కార్డుల స్థానములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రొత్తగా స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏటిఎం కార్డు పరిమాణంలో కార్డు ముందు వైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ పెద్ద చిత్రం, చౌక ధరల దుకాణం సంఖ్య, కోడ్ వంటి సెక్యూరిటీ ఫీచర్స్ తో కొత్త స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడమైనది. %ు=% కోడ్ స్కాన్ చేస్తే, కుటుంబానికి సంబందించి తీసుకునే సరుకుల వివరాలన్నీ కనిపించేలా కార్డును రూపొందించడమైనది అనంతపురము జిల్లా వ్యాప్తంగా అర్హులైన 6,57,828 రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రైస్ కార్డుల పంపిణి సెప్టెంబర్ నెల 15 వ తేది నుండి పంపిణి చేయబడుతున్నాయి. ఇప్పటివరకు 3,34,214 పంపిణీ చేయడమైనది. %ు=% కోడ్ కలిగిన ఈ స్మార్ట్ రైస్ కార్డులను చౌక ధరల దుకాణాలకు మ్యాపింగ్ చేసిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దకే పంపిణీ చేయబడుచున్నవి. బయోమెట్రిక్/ఐరిస్/%ూ%/ముఖం గుర్తింపు ద్వారా పంపిణీ చేయవలెను. స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ సమయంలో సాంకేతిక సమస్యలేవైన ఉన్నట్లయితే వాటిని పరిష్కరించి, కార్డుదారుని ఇంటివద్దే స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయాలి. 2025 జూన్ 30వ తేది వరకు అర్హులైన లబ్దిదారులకు వచ్చినటువంటి 6,57,828 స్మార్ట్ రైసు కార్డులను ఈ మొదటి దశ లో పంపిణీ చేయబడుచున్నాయి. 2025 జులై 1వ తేది నుండి సెప్టంబరు 30 వ తేదీ మధ్య అర్హత కలిగిన కార్డుదారులందరికి రెండవ దశలో పంపిణీ చేయబడతాయి.అదేవిధముగా, స్మార్ట్ రైసు కార్డుల పంపిణీ సమయములో సంబంధిత అధికారులు ఒక చోట కూర్చొని అందరు కార్డుదారులను ఒకే చోటకు పిలిపించి పంపిణీ చేయుచున్నారని, కొన్నిచోట్ల చౌక ధరల దుకాణ డీలర్లు మరియు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది చౌక ధరల దుకాణము వద్దకు కార్డుదారులను పిలిపించి, అక్కడే స్మార్ట్ రైసు కార్డులు పంపిణీ చేయుచున్నట్లుగా ఫిర్యాదులు వచ్చుచున్నవి. స్మార్ట్ రైసు కార్డులను కార్డుదారులకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా మాత్రమే పంపిణీ చేయవలయునని తెలియజేయడమైనది. జిల్లానందుగల అందరు తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు సివిల్ సప్లయిస్ డిప్యూటి తహసీల్దార్లు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా కార్డుదారుల బయోమెట్రిక్ తీసుకొని కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ జరుగునట్లు తగిన చర్యలు తీసుకొని ఈ స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీని పర్యవేక్షించ వలయునని ఆదేశించడమైనది.

## నూతన జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా పొలిటికల్ స్టాండింగ్ కమిటీ సభ్యులు యం.యం.డి.ఇమామ్




అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** అనంతపురం జిల్లా కలెక్టర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఓ.ఆనంద్ ఐ.ఏ.ఎస్ ని శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పొలిటికల్ స్టాండింగ్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్ప గుచ్చంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పొలిటికల్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ యం.యం.డి.ఇమామ్, టీడీపీ చెరుకుతోట పవన్ కుమార్, బీఎస్పీ అంజయ్య, బిజెపి ఈశ్వర్, జనసేన కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గౌ...శ్రీ ఓ. ఆనంద్ ఐఏఎస్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి



అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 20:** అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా భాధ్యతలు స్వీకరించిన ఓ.ఆనంద్ ఐఏఎస్ నీ, రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఆయనకు పూల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.అలాగే విద్యా హక్కు చట్టం అమలు చేయాలని, అంబేద్కర్ గురుకుల పాఠశాలల కొరత సమస్యకు పరిష్కారం చూపాలని,సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు మేస్,కాస్మొటిక్ చార్జెస్ పెంచాలని కోరడం జరిగింది.అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్,సురేంద్ర,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం.. బహుదూరం!



అమ్మాయిలకు వ్యాయామం.. అనేది అందని ద్రాక్షగానే మిగులుతున్నది. కుటుంబ కట్టుబాట్లు, అభద్రత.. వారిలో వ్యాయామంపై ఆసక్తి తగ్గిస్తున్నది. 'టైమ్ యూజ్ ఇన్ ఇండియా-2024' నివేదిక.. ఈ విషయాన్ని వెల్లడించింది. ఫిట్‌నెస్‌లో మహిళలు-పురుషుల మధ్య ఉన్న అంతరాన్ని బయటపెట్టింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 4,50,000 మందికి పైగా ప్రజలను అధ్యయనం చేశారు. 1529 సంవత్సరాల మహిళల్లో 3.9 శాతం మంది మాత్రమే రోజువారీ క్రీడలు, వ్యాయామంలో పాల్గొంటున్నట్లు గుర్తించారు. అదే పురుషులలో 14.8 శాతం మంది నిత్యం ఆటలతోపాటు వ్యాయామం ద్వారా ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటున్నారు. ఇక వ్యాయామం చేసే సమయంలోనూ లింగ అంతరం స్పష్టంగా కనిపిస్తున్నది. యువతులు రోజుకు సగటున 46 నిమిషాల చొప్పున వర్కవుట్లకు కేటాయిస్తున్నారు. అదే పురుషులు 64 నిమిషాలు జిమ్‌లు, గ్రౌండ్‌లలో గడుపుతున్నారు. ఈ 18 నిమిషాల అంతరం మరీ ఎక్కువగా కనిపించపోవచ్చు. కానీ, వారాలు, నెలల్లో.. ఆడవాళ్ల ఫిట్‌నెస్‌లో గణనీయమైన వ్యత్యాసానికి దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు కారణాలను అధ్యయనకారులు వివరించారు. క్రీడలు, ఫిట్‌నెస్ కంటే మహిళలు ఎక్కువగా ఇంటి పనులు, పిల్లల సంరక్షణకే పరిమితమై పోతున్నారు. ఇంటి పెద్దలతోపాటు సాంస్కృతిక నిబంధనలు కూడా వారికి వ్యతిరేకంగానే ఉన్నాయి. 13 ఏళ్లు దాటిన తర్వాత బాలికలు బహిరంగ వ్యాయామాలు, ఆటలకు దూరం అవుతున్నారు. అదే సమయంలో చాలా కుటుంబాలు అబ్బాయిలను ఆటల్లో ప్రోత్సహిస్తున్నాయి. అమ్మాయిలు మాత్రం ఇంట్లోనే ఉండాలని, చదువులపై దృష్టిపెట్టాలని ఒత్తిడి చేస్తున్నాయి. మెట్రో నగరాల్లో ఈ మనస్తత్వం ఇప్పుడిప్పుడే మారుతుండగా.. చిన్నస్థాయి పట్టణాలు, పల్లెల్లో ఈ వివక్ష ఇంకా తీవ్రంగానే ఉన్నది. ఇక బహిరంగ ప్రదేశాల్లో భద్రత లేకపోవడం కూడా మహిళలు ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టలేకపోవడానికి మరో కారణం. పార్కులు, ఆట స్థలాల్లో ఆధిపత్యమంతా పురుషులదే! దాంతో, చాలామంది మహిళలు బహిరంగంగా వ్యాయామం చేయడం సురక్షితం కాదని భావిస్తున్నారట. ముఖ్యంగా తెల్లవారుజామున, రాత్రిపూట.. వారు వ్యాయామానికి దూరం అవుతున్నారట. అయితే, ఫిట్‌నెస్ కాపాడుకోవడం అనేది.. దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలపై ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, ఒత్తిడి ప్రమాదం తగ్గుతుందని అంటున్నారు. యుక్తవయసులో ఫిట్‌నెస్ బలహీనంగా ఉంటే.. అది వారి జీవితాంతం వెంటాడుతూనే ఉంటుందని హెచ్చరిస్తున్నారు. రోజువారీ వ్యాయామం.. మహిళల జీవనశైలి వ్యాధులను నివారించడంతోపాటు వారి జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని చెప్పుకొస్తున్నారు.

# మిత్ర పురుగులతో మేలు



పెరటి తోటలను ఆశించే చీడపీడలను నివారించడానికి రసాయన మందులనే ఆశ్రయించాల్సిన అవసరంలేదు. మొక్కలకు మేలుచేసే మిత్ర పురుగులను ఆకర్షిస్తే సరిపోతుంది. ఫలితంగా.. కొన్నిరకాల తెగుళ్లను నియంత్రించి, తోటను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. సాలె పురుగులు, తూనీగలు, పైరేట్ నల్లులతోపాటు కొన్నిరకాల ఈగలు కూడా పంటలకు మేలు చేస్తాయి. మొక్కలకు హానిచేసే రకరకాల కీటకాలను నివారించడంలో ఇవి సాయపడతాయి. ముఖ్యంగా పేనుబంక, దోమలు, తెల్లదోమ వంటి హానికర పురుగులను తిని మొక్కలను కాపాడతాయి. అయితే, రసాయన మందులు ఎక్కువగా వాడితే.. మిత్రపురుగులు కూడా చనిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి, వాటి వాడకాన్ని తగ్గించి, సేంద్రియ పద్ధతులను పాటించండి. దీనివల్ల రసాయనాల అవశేషాలు లేని కూరగాయలు, ఆకు కూరలు చేతికి అందుతాయి. ఇక కొన్నిరకాల పక్షులు కూడా చీడపురుగులను తింటాయి. వాటికోసం తోటల్లో పక్షిస్థావరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిది. తోటలో మొక్కల వైవిధ్యాన్ని పెంచడం కూడా ఓ చిట్కానే! తోటలోకి మిత్ర పురుగులను ఆకర్షించే కొన్ని మొక్కలను నాటండి. సోంపు, కొత్తిమీర, మెంతులు నాటడం వల్ల లేడీబగ్స్, హొవర్‌ఫ్లై లాంటి ఈగలు వస్తాయి.

# సూపర్ బ్రెయిన్ కోసం యోగా.. బాబా రాందేవ్ సలహాలు పాటిస్తే అద్భుతాలు పక్కా

ఈ పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత అనేది చాలా అవసరం. వీటిని కొన్ని ఈజీ పద్ధతులతో పెంచుకోవచ్చని బాబా రామ్‌దేవ్ చెబుతున్నారు. దీన్ని కోసం కొన్ని ఆసనాలను సూచించారు. వీటిని ప్రతిరోజూ సాధన చేస్తే మెదడు కార్యకలాపాలను నేరుగా పెంచుతాయి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం..



జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచుకోవడానికి చాలామంది రకరకాల మార్గాలను అన్వేషిస్తుంటారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులకు పదునైన మెదడు చాలా అవసరం. ఈ నేపథ్యంలో యోగా గురువు బాబా రాందేవ్ కొన్ని సులభమైన పద్ధతులను సూచించారు. రోజూ యోగా, ప్రాణాయామం చేయడంతో పాటు సరైన ఆహారం తీసుకుంటే మెదడు శక్తి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవచ్చని ఆయన చెబుతున్నారు.

### మెదడుకు పదును పెట్టే యోగాసనాలు

మెదడు చురుగ్గా పనిచేయడానికి యోగాలో కొన్ని ప్రత్యేకమైన ఆసనాలు ఉన్నాయి. బాబారామ్‌దేవ్ ప్రత్యేకంగా సూపర్‌బ్రెయిన్ యోగా అనే వ్యాయామాన్ని సిఫార్సు చేస్తున్నారు. ఇది చాలా సులభంగా అనిపించినా, మెదడును శక్తివంతం చేయడానికి గొప్ప మార్గం. పిల్లలకు ఇది చదువులో ఏకాగ్రతను పెంచుతుంది.. పెద్దలలో మానసిక అలసటను తగ్గిస్తుంది.

### సూర్య నమస్కారం: మెరుగైన రక్త ప్రసరణ కోసం

రామ్‌దేవ్ ప్రకారం.. సూర్య నమస్కారం అత్యంత ప్రయోజనకరమైన యోగా. రోజూ కొన్ని రౌండ్లు సూర్య నమస్కారాలు చేస్తే శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీనివల్ల మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ అంది, చురుగ్గా, ఉల్లాసంగా ఉంటుంది. పుష్-అప్స్ వంటి వ్యాయామాలు కూడా శరీరం, మనస్సు రెండింటినీ బలోపేతం చేస్తాయి.

### ప్రాణాయామంతో జ్ఞాపకశక్తి బలోపేతం

మెదడు ఆరోగ్యానికి శ్వాస వ్యాయామాలు చాలా ముఖ్యం. లోతైన శ్వాస, కపాలాభతి, అనులోమ-విలోమ ప్రాణాయామం వంటివి ఒత్తిడిని తగ్గించి, మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు, ఏకాగ్రత కూడా పెరుగుతుంది.

### ఆహారంపై శ్రద్ధ ముఖ్యం

యోగా, ప్రాణాయామంతో పాటు సరైన ఆహారం తీసుకోవడం కూడా చాలా ముఖ్యమని స్వామి రామ్‌దేవ్ సూచించారు. మీ ఆహారం పోషకాలు లేకపోతే మెదడు పూర్తి సామర్థ్యంతో పనిచేయదు తాజా పండ్లు, ఆకుపచ్చ కూరగాయలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. ఇవి మెదడుకు అవసరమైన విటమిన్లు, ఖనిజాలను అందిస్తాయి. రోజంతా తగినంత నీరు తాగడం ముఖ్యం. డీహైడ్రేషన్ వల్ల మెదడు పనితీరు తగ్గుతుంది. యోగా, ప్రాణాయామం క్రమం తప్పకుండా సాధన చేస్తేనే ఫలితాలు కనిపిస్తాయి. ఒత్తిడిని తగ్గించుకుని, తగినంత నిద్ర పోవడం కూడా జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి చాలా ముఖ్యం. ఎందుకంటే ఒత్తిడి, నిద్ర లేకపోవడం మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. జ్ఞాపకశక్తిని బలహీనపరుస్తాయి.

# యాపిల్ పండ్లను రోజుకు ఒక్కటే తినాలా..? ఎక్కువ తింటే ఏమవుతుంది..?



యాపిల్ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. యాపిల్ పండ్లలోనూ అనేక రకాలు ఉంటాయి. మనకు మన దేశంలో పండే యాపిల్స్‌తోపాటు విదేశీ యాపిల్స్ కూడా అందుబాటులో ఉంటున్నాయి. అయితే యాపిల్ పండ్లను రోజూ తినడం వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. రోజుకో యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే ఉండదని అంటుంటారు. అయితే యాపిల్ పండ్లను నిజంగా రోజుకు ఒక్కటే తినాలా..? ఎక్కువ తినకూడదా..? యాపిల్ పండ్లలో ఉండే పోషకాలు ఏమిటి..? వీటి వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? అని చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే వీటికి నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

### పోషకాలు అధికం..

యాపిల్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. షుగర్ లెవల్స్‌ను తగ్గించి డయాబెటిస్ అదుపులో ఉండేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ కారణంగా మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. యాపిల్ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం కారణంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లలో ఉండే పెక్టిన్ కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. యాపిల్ పండ్లలో అధికంగా ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్ హృదయ సంబంధిత సమస్యలు రాకుండా చూస్తుంది. యాపిల్ పండ్లు బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్, నీరు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

### డయాబెటిస్ సమస్యకు..

యాపిల్ పండ్లలో ఉండే ఫైబర్ కారణంగా మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్ గా మారి రక్తంలో వేగంగా కలవకుండా నిరోధించవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా నియంత్రణలో ఉంటాయి. శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజూ ఒక యాపిల్ పండును తినే వారిలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తేలింది. యాపిల్ పండ్లలో ఉండే పెక్టిన్ కారణంగా ఇది ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. అందువల్ల యాపిల్ పండ్లను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. యాపిల్ పండ్లలో ఉండే అధిక యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు.

### ఎన్ని తినాలి..?

యాపిల్ పండ్లను తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. వృద్ధాప్యంలో అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఒక యాపిల్ పండులో 95 క్యాలరీల శక్తి ఉంటుంది. 25 గ్రాముల పిండి పదార్థాలు, 4.4 గ్రాముల ఫైబర్, 19 గ్రాముల సహజసిద్ధమైన చక్కెరలు, 0.5 గ్రాముల ప్రోటీన్లు, 0.3 గ్రాముల కొవ్వులు ఉంటాయి. యాపిల్ పండ్లను తినడం వల్ల అధిక మొత్తంలో విటమిన్లు సి, ఎ, కెలతోపాటు పొటాషియం వంటి పోషకాలను కూడా పొందవచ్చు. ఇక యాపిల్ పండ్లను రోజుకు ఒక్కటే తినాలా..? ఇంకా ఎక్కువ తినకూడదా..? అంటే.. సాధారణంగా రోజుకు 2 వరకు యాపిల్ పండ్లను తినవచ్చు. దీని వల్ల ఎలాంటి దుష్పరిణామాలు కలగవు. కానీ యాపిల్ పండ్లలో ఉండే ఫైబర్ కారణంగా ఈ పండ్లు కొందరికి సులభంగా జీర్ణం కావు. కనుక అలాంటి వారు యాపిల్ పండ్లను రోజుకు ఒకటి తింటే మంచిది. ఇలా ఈ పండ్లను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఇండియా, మోదీ నాకు మంచి సన్నిహితులే: డోనాల్డ్ ట్రంప్



లండన్: వాణిజ్య యుద్ధం నేపథ్యంలో అమెరికా, భారత్ మధ్య సంబంధాలు బలహీనపడ్డ విషయం తెలిసిందే. అయితే ప్రధాని మోదీపై మాత్రం ట్రంప తన ప్రశంసలను ఆపడం లేదు. ప్రధాని మోదీకి తాను సన్నిహితంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. సెప్టెంబర్ 17వ తేదీన మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు. ఇండియాకు చాలా దగ్గరగా ఉన్నానని, ప్రధాని మోదీ కూడా తనకు దగ్గరి వ్యక్తే అని, ఫోన్‌లో మాట్లాడి బర్త్‌డే విషెస్ చెప్పినని, తమ మధ్య మంచి సంబంధాలు ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని చెప్పడం గమనార్హం.రష్యా వద్ద ఇంధనం కొంటున్న భారత్‌పై అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. భారతీయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను అమెరికా 50 శాతానికి పెంచడంతో రెండు దేశాల మధ్య ప్రచ్ఛన్న వాణిజ్య యుద్ధం సాగుతోంది. అయితే ద్వైపాక్షిక చర్చల ద్వారా వాణిజ్య సమస్యలను పరిష్కరించుకోనున్నట్లు చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ వీ అనంత నాగేశ్వరన్ తెలిపారు.

# ఈ సహజసిద్ధమైన డ్రింక్స్‌లో దేన్నయినా సరే రోజూ తాగండి.. మీ లివర్ క్లీన్ అవుతుంది..!



ప్రస్తుత తరుణంలో మనం పాటిస్తున్న అనేక ఆహారపు అలవాట్లు, జీవన విధానం, ఇతర కారణాల వల్ల చాలా మంది అధికంగా బరువు పెరుగుతున్నారు. అలాగే డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొందరు పలు ఇతర రోగాలతో కూడా సతమతం అవుతున్నారు. అయితే చాలా వరకు వ్యాధులు సరైన జీవనశైలిని పాటించకపోవడం వల్లనే వస్తాయి. ఇక లివర్ ఆరోగ్యం విషయానికి వస్తే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల లివర్ ఆరోగ్యం కూడా అప్పుడప్పుడు మందగిస్తుంది. దీన్ని పట్టించుకోకపోతే తీవ్రమైన లివర్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల సహజసిద్ధమైన డ్రింక్స్‌ను ఇంట్లోనే తయారు చేసుకుని తరచూ తాగడం వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది.

### నిమ్మరసం, అల్లం..

లివర్‌ను క్లీన్ చేసేందుకు గాను ఉపయోగపడే సహజసిద్ధమైన డ్రింక్స్ ఏమిటో, వాటిని ఎలా తయారు చేసుకోవాలో, వాటి వల్ల కలిగే లాభాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. లివర్ క్లీన్ అయ్యేందుకు గాను నిమ్మరసం, అల్లం రసం ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ డ్రింక్‌ను తయారు చేసేందుకు గాను ముందుగా ఒక కప్పు గోరు వెచ్చని నీళ్లను తీసుకోవాలి. అందులో సగం నిమ్మకాయ ముక్కను పూర్తిగా పిండాలి. అందులోనే కొద్దిగా అల్లం రసం కూడా వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపునే సేవించాలి. తరువాత 30 నిమిషాలు వేచి ఉండి బ్రేక్ ఫాస్ట్ చేయాలి. ఇలా రోజూ ఈ డ్రింక్‌ను ఎప్పటికప్పుడు తయారు చేసి తాగడం వల్ల లివర్ లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. నిమ్మరసం, అల్లం రసంలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను క్లీన్ చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి.

### పసుపు, బీట్ రూట్ జ్యూస్..

లివర్‌ను క్లీన్ చేసేందుకు పసుపు, బీట్ రూట్ జ్యూస్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక చిన్న బీట్ రూట్‌ను తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. అనంతరం ఆ ముక్కలను మిక్సీలో వేయాలి. అందులోనే కొద్దిగా పసుపు వేసి కలపాలి. తరువాత జ్యూస్‌లా పట్టాలి. అవసరం అయితే కొద్దిగా నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా తయారు చేసిన మిశ్రమంలోంచి ఒక కప్పు మోతాదు జ్యూస్‌ను తీసుకుని ఉదయం పరగడుపునే సేవించాలి. ఇలా ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఫ్యాటీ లివర్ నుంచి త్వరగా బయట పడవచ్చు.

### డాండెలియోన్ వేరు..

డాండెలియోన్ అనే మొక్కకు చెందిన వేర్లు కూడా లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ మొక్కకు చెందిన ఎండబెట్టిన వేర్లు మనకు మార్కెట్ లో లభిస్తాయి. వీటిని తెచ్చి శుభ్రంగా కడిగి ఎండబెట్టాలి. తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి నిల్వ చేసుకోవాలి. ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో ముందుగా సిద్ధం చేసుకున్న డాండెలియోన్ మొక్క వేరు ముక్కను వేసి సన్నని మంటపై 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత ఆ నీటిని వడకట్టి తాగేయాలి. ఈ మొక్క వేరు వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. పిత్తాశయంలో పైత్య రసం సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. కనుక ఈ వేరుతో డికాషన్ తయారు చేసి రోజూ తాగుతుంటే లివర్‌ను క్లీన్‌గా ఉంచుకోవచ్చు. లివర్‌కు చెందిన అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. అయితే ఈ డ్రింక్స్ అన్నీ సహజసిద్ధమైనవే అయినప్పటికీ లివర్ సమస్య ఉన్నవారు వైద్యుల సలహా మేరకు వీటిని తాగడం మంచిది.

# ఏంటి ఈ ఉల్లిపాయలను తింటే క్యాన్సర్ వస్తుందా?.. తెలిస్తే వెంటనే మానేస్తారు?

ఉల్లిపాయ.. ఇది లేనిదే ఇంట్లో వంటచేయడమే కుదరదు. ఎందుకంటే ఉల్లిపాయను ప్రతిరోజూ ఒకటి కంటే ఎక్కువ ఆహార పదార్థాలలో ఉపయోస్తాం. చాలా ఇళ్లలో గృహిణులు ఉల్లిపాయలు లేవంటే వంటచేయడమే మానేస్తారు. అలా ఉంటుంది వాటి క్రేజ్. కానీ ఈ ఉల్లిపాయల్లో కొన్నింటిని తినడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆవేంటో తెలుసుకుందాం పదండి. సాధారణంగా ప్రతిరోజూ ఏదో ఒక ఆహారంలో మనం ఉల్లిపాయను ఉపయోగిస్తాం. ఇవి లేకుండా కూరగాయాలు చేస్తే అసలు టేస్టే ఉండదు. చాలా ఇళ్లలో, గృహిణులు ఉల్లిపాయలు లేకుండా వంట చేయమంటే అస్సలూ కుదరదని మొహం మీదే చెప్పేస్తారు. అలా ఉంటుంది వీటి క్రేజ్ మరీ. అయితే కొన్ని సార్లు ఉల్లిపాయలపై నల్ల మచ్చలు రావడం, లేదా బూజు పట్టడం జరుగుతుంది. అలాంటి వాటిని తినడం ఆరోగ్యానికి చాలా హానికరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవును మీరు విన్నది నిజమే వీటిని తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో తెలిస్తే.. అలాంటి వాటిని తినడం మీరు ఇప్పుడే మానేస్తారు. పోషకాహార నిపుణుల ప్రకారం.. కొందరు ఉల్లిపాయలో దెబ్బతిన్న భాగాన్ని, అంటే నల్ల మచ్చలు ఉన్న ప్రాంతాన్ని తొలగించి, మిగిలిన భాగాన్ని మాత్రమే ఉపయోగిస్తారు. కానీ ఇలా చేయడం చాలా పెద్ద తప్పు. ఈ రకమైన బూజు ఎక్కువగా ఉల్లిపాయ లోపలి భాగంలో మాత్రమే కనిపిస్తుంది. దీనిని గుర్తించడం చాలా కష్టం అని వారు చెప్తున్నారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710